## ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే



16లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 13, జూన్ 2024 | 16 పేజీలు




# ద్విభాషలో పాఠ్యాంశాలు

- తేలికగా అర్ధమయ్యేందుకే ముద్రణ
- విద్యార్థులపై బ్యాగ్ భారం తగ్గించేందుకు చర్యలు
- విద్యా సంవత్సరం క్యాలెండర్ విడుదల
- పరీక్షల షెడ్యూల్ ప్రకటన
- నెలకు ఒకరోజు పూర్తిగా ఆటపాటలకు
- సెమీ రెసిడెన్షియల్‌పై ఫోకస్

**ప్రభాతవార్త, సూర్యాపేట:** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులు, పిల్లలకు నమ్మం కలిగించేందుకు అనేక చర్యలను తీసుకుంటుంది. ప్రతి ఒక్కరూ విద్య ప్రాధాన్యతను గుర్తించి చదువుకునేలా చేసేందుకు ప్రభుత్వము కృషి చేస్తుంది. ఇప్పటికే పాఠశాలల బలోపేతానికి పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. మరో అడుగు ముందుకేసి మరిన్ని కార్యక్రమాలు అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాల లేని గ్రామం ఉండకూడదని నిర్ణయించి చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో 2022-23 విద్యా సంవత్సరం నుండి ఆంగ్ల మధ్యమాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థులు ఆకర్షితులయ్యేలా ప్రైవేటు పాఠశాలలకు తామేమి తక్కువ కాదంటూ నిరూపించేందుకుగాను ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలన్నారు. ఈ క్రమంలో పాఠ్యపుస్తకాలను ఆంగ్లము, తెలుగు మాధ్యమాల్లో ముద్రించి విద్యార్థులకకు అందజేస్తున్నారు. సులువుగా అర్థం చేసుకునేందుకు గాను ద్వి భాష విధానాన్ని అమలు చేశారు. ఒకే పుస్తకంలో ఒకవైపు తెలుగు మరోవైపు ఆంగ్ల భాషలో ముద్రించారు. 2వ పేజీలో...



# స్కూలు బ్యాగు బహుభారం!

- నర్సరీ ఎల్కేజీల్లోనే కేజీల కొద్దీ పాఠ్యపుస్తకాలు
- లేత వయసులో స్కూల్ బ్యాగ్ మోయలేక కుంగిపోతున్న చిన్నారుల భుజాలు
- ప్రైవేటు పాఠశాలలో అమలు కాని జీవో నెంబర్ 22

మధ్యపేజీలో...

# ఆరు నెలలు గడిచినా పాస్ కానీ బిల్లులు

- ట్రెజరీలో మూలుగుతున్న కోట్లాదిరూపాయల చెక్కులు
- న్యాయ పోరాటానికి సన్నద్ధమవుతున్న కాంట్రాక్టర్‌లు, ప్రజాప్రతినిధులు
- పే అండ్ అకౌంట్స్‌కే పరిమితమైన రూ.10కోట్ల బిల్లులు

భువనగిరి, ప్రభాతవార్త : గత ఆరు మాసాలుగా ఖజానాలో కాసులు లేక కోట్లాది రూపాయలు విలువ చేసే చెక్కులు పే అండ్ అకౌంట్‌లోనే మూలుగుతున్నాయి. దొరికిన చోటల్లే అప్పు, సప్పు చేసి పనులు చేసిన మాజీ సర్పంచ్‌లు బిల్లుల విడుదల కోసం ఉపసర్పంచ్ కౌంటర్ సంతకంతో చెక్కులను ఆథరైజేషన్ చేశారు. గత నవంబర్ నుంచి నేటి వరకు ఏ ఒక్క గ్రామపంచాయతీ పరిధిలో పనులు చేసినా ప్రజాప్రతినిధులకు చిల్లి గవ్వ బిల్లుల విడుదలకు చెక్కులు పాస్ కాకపోవడంతో అర్ధాకలితో జిల్లాలో అలమటించాల్సిన దుస్థితి నెలకొంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు కాంట్రాక్ట్ పనులు చేసిన కాంట్రాక్టర్‌లు బిల్లుల కోసం గత ఆరు మాసాలుగా ప్రభుత్వం కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో పనులు చేసిన కాంట్రాక్టర్‌లకు సంబంధించిన సుమారు రూ.2వేల పైచిలుకు చెక్కులు పే అండ్ అకౌంట్ విభాగంలోనే మూలుగుతున్నాయి.



వివరాలు 2లో..



# ఏంకొనేటట్టు లేదు... తినేటట్టు లేదు..


పెరుగుతున్న ధరలు | ఆందోళనలో ప్రజలు

# ద్విభాషలో పాఠ్యాంశాలు

మొదటి పేజీ తరువాయి

తెలుగు మాధ్యమంలో చదువుకొని ఆంగ్ల మాధ్యమంలో చేరిన వారికి ఆంగ్లం అర్థం చేసుకోవాలంటే ఇబ్బంది కలుగుతుందని ఉద్దేశంతో రెండు భాషల్లో పాఠ్యపుస్తకాలను ముద్రించి అందజేస్తున్నారు. గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం పుస్తకాలను ఒకవైపు ఆంగ్లం మరోవైపు తెలుగు బాషలో ముద్రించారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పాఠ్యపుస్తకాలను సైతం రెండు బాషల్లో ముద్రించారు. ఆంగ్ల పదాలకు అర్థం తెలుసుకోవాలంటే పక్కనే ఉన్న తెలుగు బాషను చదువుకుంటే విద్యార్థులు తేలికగా అర్థం చేసుకోగలుగుతారు. రెండు భాషల్లో పుస్తకాలను ముద్రించటంతో పేజీలు ఎక్కువగా అవుతుండడంతో పార్ట్ 1లో కొన్ని పాఠ్యాంశాలు పార్ట్ 2లో మరికొన్ని పాఠ్యాంశాలను ముద్రించి పంపిణీ చేస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఆంగ్ల భాష పట్ల పట్టు తక్కువగా ఉండడంతో మెరుగుపరిచేందుకు గాను ఫలితాలను పెంచేందుకు గాను ద్విభాషా విధానంలో పాఠ్యపుస్తకాలను ప్రచురించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెద్ద సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1,481 పాఠశాలలు, సూర్యాపేట జిల్లాలో 930 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 712 పాఠశాలలు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను సకాలంలో పంపిణీ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా విద్యాశాఖ అధికారులు 2024-25 విద్యా సంవత్సరం క్యాలెండర్‌ను విడుదల చేశారు. నెలకు ఒక రోజు పూర్తిగా ఆటపాటలకు కేటాయించాలని నిర్ణయించారు. పాఠ్యాంశాల బోధన, పరీక్షల షెడ్యూల్‌ను కూడా ప్రకటించారు. పిల్లలపై బ్యాగ్ భారం పడకుండా చర్యలు చేపట్టారు. ఈ విద్యా సంవత్సరంలో పది రోజులపాటు బ్యాగు లేకుండా బడి నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. స్కూల్ బ్యాగు లేకుండా వచ్చిన విద్యార్థులకు ఆటపాటలు, అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాలని విద్యాశాఖ సూచించింది. పది రోజులపాటు నో బ్యాగ్ డే నిర్వహించనున్నారు. విద్యా సంవత్సరంలో ఏ రోజు నో బ్యాగ్ డే నిర్వహించాలో తెలియజేస్తామని విద్యాశాఖ సూచించింది. ఈ విద్యా సంవత్సరంలో 229 రోజులు పాఠశాలల పని దినాలుగా నిర్ణయించారు. 2025 ఏప్రిల్ 24 పాఠశాలల చివరి పని దినంగా ప్రకటించారు. పదవ తరగతి విద్యార్థులకు జనవరి 10 వరకు పాఠ్యాంశాలు పూర్తిచేయించాలని విద్యా సంవత్సరం క్యాలెండర్లో పేర్కొన్నారు. ఒకటో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు పాఠ్యాంశాలకు 2025 ఫిబ్రవరి 28 వరకు పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రతిరోజు పాఠశాల అసెంబ్లీకి ముందు లేదా తర్వాత యోగ, మెడిటేషన్ నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఎఫ్ఏ, ఎస్ఏ పరీక్షలు నిర్వహణ, దసరా, సంక్రాంతి సెలవులను కూడా కేలండర్లో పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం అక్టోబర్ 3 నుండి 14 వరకు దసరా సెలవులు ఉంటాయి. డిసెంబర్ 22 నుండి 27 వరకు క్రిస్మస్ సెలవులు ఉంటాయి. డిసెంబర్ 22 నుండి 27 వరకు క్రిస్మస్ సెలవులు ఉంటాయి. 2025 జనవరి 13 నుమడి 17 వరకు సూంక్రాంతి సెలవులు ప్రకటించారు. ఎఫ్ఏ-1 పరీక్షలు జూలై 31 లోపు, ఎఫ్ఏ-2 సెప్టెంబర్ 30లోపు నిర్వహించాలని పేర్కొన్నారు. ఎస్ఏ-1 అక్టోబర్ 21 నుంచి 28 వరకు నిర్వహిస్తారు. ఎఫ్ఏ-3 డిసెంబర్ 17లోపు, ఎఫ్ఏ-4 పరీక్షలు 29 జనవరి 2025 లోపు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించాలని. ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఎఫ్ఏ-4 పరీక్షలు 28 ఫిబ్రవరి 2025లోపు నిర్వహించాలి. ఎస్ఏ-2 పరీక్షలు 9 ఏప్రిల్ 2025 నుండి 19ఏప్రిల్ 2025 వరకు నిర్వహించాలి. పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు 2025 ఫిబ్రవరి 28లోపు నిర్వహించాలని విద్యాశాఖ జారీచేసిన విద్యా సంవత్సరం క్యాలెండర్లో పేర్కొన్నారు. విద్యా సంవత్సరం క్యాలెండర్లో రూపొందించిన షెడ్యూల్‌ను ప్రతి ఒక్కరు అమలు చేయాలని ఆదేశించారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో సెమి రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వము పరిశీలిస్తుంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించాలనే ఆలోచన ప్రభుత్వము చేస్తుంది. పూర్తిస్థాయి రెసిడెన్షియల్ విధానంతో తల్లిదండ్రుల పిల్లల మధ్య సంబంధాలు బలహీనపడుతున్నట్లు ఒక అధ్యయనములో తేలిందని ప్రభుత్వము భావిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించిన నేపథ్యంలో మరింత బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారు. కాగా పాఠశాలల్లో పారిశుద్ధ్యం పేరుకుపోతుంది. పారిశుద్ధ్య పనుల నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీలకు అప్పగించడంతో పూర్తిస్థాయి న్యాయం జరగడం లేదు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 3,211 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో ఒకవైపు ఉపాధ్యాయులు, మరోవైపు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆకతాయిలతో పాఠశాలల పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయి. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు తక్కువగా ఉండటం ఉన్నవారికి పని భారము అధికం కావడంతో పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. దీంతో ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కూలీల ఏర్పాటు చేసుకుని పారిశుద్ధ్య పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వము వారిని తొలగించడంతో ఇబ్బందులు తలెత్తాయి. గ్రామ పంచాయతీలకు పారిశుద్ధ్య పనుల బాధ్యతలు అప్పగించడంతో నిత్యం కార్మికులు పాఠశాలలకు వచ్చి పనులు చేయలేకపోతున్నారు. ఇందుకు గ్రామాల్లో పని భారమే కారణం, ప్రభుత్వం ఈ విషయంలో స్పందించి పాఠశాలలకు స్కావెంజర్లను నియమించి పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆరు నెలలు గడిచినా పాస్ కానీ బిల్లులు






మొదటి పేజీ తరువాయి

వాటి విలువ సుమారుగా యాదాద్రి జిల్లాలో రూ.10కోట్ల పైచిలుకే ఉంటుందని సంబంధిత అధికారులు స్పష్టంగా పేర్కొంటున్నారు. దొరికిన చోటల్లే అప్పులు చేసి మురికి కాలువల, సీసీ రోడ్ల, పైపులైన్ల మరమ్మత్తులతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేసి ఇంజనీరింగ్ అధికారులకు సైతం తునమో, పనమో ఇచ్చి ఎంబుక్‌లను రికార్డులు చేసుకుని సంబంధిత బిల్లుల కోసం ట్రెజరీ కార్యాలయాల చుట్టూ గత నవంబర్ మాసం నుంచి చెప్పులు అరిగేలా తిరుగుతున్నా చిల్లి గవ్వ అందిన దాఖలాలు లేకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సమాయత్తం అవుతున్నారు. దీనికి తోడు గతంలో సర్పంచ్‌ల్లా వ్యవహరించిన పలు గ్రామాల ప్రజాప్రతినిధులు చేసిన పనులకు సంబంధించి బిల్లుల విడుదల కోసం ఉపసర్పంచ్‌లకు కౌంటర్ సంతకాలు చేయించి సంబంధిత అధికారులకు ఎం.బుక్‌లతో రికార్డులు అందజేసినా మార్చి 31 నాటికి నయా పైసా మాజీ సర్పంచ్‌లకు అందిన దాఖలాలు లేవు. గత్యంతరం లేని ట్రెజరీ కార్యాలయాల అధికారులు ఆర్థిక సంవత్సరం ముగియడంతో కోట్లాది రూపాయలు విలువ చేసే చెక్కులను తిరిగి మరో మారు సంబంధిత గ్రామపంచాయతీల డ్రాయింగ్ అధికారుల సంతకాలు తీసుకుని నూతన చెక్కులను సమర్పించాలని ఆదేశించడంతో వదరాని పాట్లు పడి గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా ఉన్న అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శుల కౌంటర్ సంతకాలతో తిరిగి ట్రెజరీ కార్యాలయాలకు చెక్కులను సమర్పించారు. అయినా మూడు మాసాలు గడుస్తున్నా మరో మారు తిరిగి ట్రెజరీ కార్యాలయాలకు చేరిన చెక్కులకు అతీగతి లేకుండా పోవడంతో చేసిన పనులకు బిల్లులు రాక అప్పులు ఇచ్చిన వ్యక్తులకు సరైన సమాధానం చెప్పలేక ఆత్మహత్యనే శరణ్యం అంటూ పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, పలువురు కాంట్రాక్టర్లు ప్రభాతవార్త ముందు వాపోతున్నారు. జిల్లా పరిధిలో సుమారు రూ.2వేల పైచిలుకు చిక్కులు ఖజానాలో కాసులు లేక రూ.10కోట్ల విలువ చేసే బిల్లులు గత ఆరు మాసాలుగా నిలిచిపోవడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రస్తుతం ఎంపీటీసీ పదవిలో కొనసాగుతున్న అభ్యర్థులు సైతం ప్రభుత్వం నుంచి విడుదల అయిన 15వ ఆర్థిక గ్రాంట్ కింద విడుదల అయిన నిధులతో జిల్లా వ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు మురికి కాలువల నిర్మాణాలు, కల్వర్ట్ల నిర్మాణాలు చేపట్టిన సంఘటనలు అనేకం ఉన్నాయి. వీటికి సైతం బిల్లులు అందకపోవడంతో తాము అప్పులు చేసి అనవసరంగా ఎన్నికల్లో పోటీ చేశామని పేరు వెల్లడించడానికి నిరాకరించిన ఎంపీటీసీలు తమ మనోవేదనను వెలుబుచ్చుతున్నారు. నూతనంగా ఎన్నికైన ప్రభుత్వంపై గంపెడు ఆశలతో పెండింగ్ బిల్లుల కోసం నిరీక్షణలు చేస్తున్నా బాధితులకు సంబంధిత అధికారులు స్పందించి బకాయి నిధులను సకాలంలో ఏ మేరకు విడుదల చేయిస్తారో వేచి చూడాల్సిందే.

# పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేత

**తిరుమలగిరి, ప్రభాతవార్త :**



బడిబాట కార్యక్రమంలో మండలంలోని తాటిపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠపుస్తకాలు దుస్తులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో ఐ.శాంతయ్యమాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొదిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్య,నోట్ పుస్తకాలు సంవత్సరానికి రెండు జతల దుస్తులు మధ్యాహ్న భోజనం అందిస్తుందని, అంతేకాకుండా కంప్యూటర్ విద్య, డిజిటల్ క్లాసుల సౌకర్యం పాఠశాలలో ఉన్నాయని, ఈ అవకాశాన్ని గ్రామంలోని తల్లిదండ్రులు వినియోగించుకుని, ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ పాఠశాలల తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.వెంకటేశ్వర్లు, ఎంపీవో మారయ్య, మండల ఏపీఎం సైదయ్య, గ్రామ కార్యదర్శి రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సైదమ్మ, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా బ్రహ్మం

**తిరుమలగిరి, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా వంగరి బ్రహ్మంను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు తెలిపారు. బుధవారం జరిగిన బీసీ సంఘం సమావేశంలో అతనికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ ఆయన మాట్లాడుతూ .. అందరిని కలుపుకుని పోయి సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వంగరి బ్రహ్మం మాట్లాడుతూ .. జిల్లా కార్యదర్శిగా నన్ను నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సమ్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తానని అలాగే అందరి సలహాలు, సూచనలు తీసుకుని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వాలు ఇచ్చిన పిలుపు మేరకు సమగ్ర కుల గణన, స్థానిక సంస్థలలో బీసీల రాజకీయ రిజర్వేషన్లు అమలు కొరకు, సమస్యలపై స్పందించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ బీసీల రాజ్యాధికారం కొరకు పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాసాని శ్యామ్, శీల ఉపేందర్, ముద్దంగుల యాదగిరి, వంగలి సోమకృష్ణ, మద్దూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

### : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, జూన్ 12 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాన్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీలోని తంగడపల్లి. చౌటుప్పల్, లింగోజిగూడెంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ఉచిత పాఠ్య పుస్తకాలను బుధవారం ఆయన పంపిణీ చేశారు. పండుగ వాతావరణంలో పాఠ్య పుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర ఆపటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విద్యా విధానాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. తంగపడల్లిలో ఒకే రోజు ముగ్గురు విద్యార్థులను బడిలో నమోదు చేయించిన అంజయ్యను సన్మానించారు. ఈ కార ్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య, ఆలె నాగరాజు, పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణ



బాలక్రిష్ణ, తంగడపల్లి ఎపిపిసి అధ్యక్షులు ఊదరి పద్మ, బొడిగె రామకృష్ణ, సిహెచ్ఎం భార్గవి, ఉపాధ్యాయులు మోటె సత్తయ్య, శ్రీరాములు, నర్సింగా వు,వెంకటేశ్వర్‌రావు, యాదయ్య, రాజేంద్ర ప్రసాద్, రవికుమార్, నర్సింహా, వెంకన్న, రమాదేవి, మంగమ్మ, శ్వేత, కిరణ్ తదితరులున్నారు.

# రైతుల సంక్షేమమే సహకర సంఘం లక్ష్యం

*చౌటుప్పల్, జూన్ 12 ప్రభాతవార్త*



రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం ముందుకు సాగుతుందని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం బుధవారం సంఘం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించి తీర్మానించారు. లింగోటంలోని సహకార సంఘం భవనాన్ని పునరుద్దరించాలని, ఎంఎస్‌పి స్కీం కింద లింగోటంలో నూతనంగా 500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం చేపట్టాలని, సంఘం ద్వారా ఇచ్చే పంట రుణాలను రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు పెంచాలని, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలను అందించేలా చర్యలు తీసుకోవాలని తీర్మాణించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సిఇఓ రమేష్, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటేశం, కృష్ణ, శ్రీశైలం, పద్మ, వెంకట్‌రెడ్డి, సాయిలు, బాలరాజు, శశిధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్ ్దటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సహకార సంఘం చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి బూర్గు కృష్ణారెడ్డి, కాయితి రమేష్, మాజీ సర్పంచులు, రైతులు తదితరులున్నారు.

# చేనేత పారిశ్రామికులపై అక్రమ కేసులపై ఆర్డిఓకు వినతి

*చౌటుప్పల్, జూన్ 12 ప్రభాతవార్త*

చౌటుప్పల్ చేనేత సహాకర సంఘంలో జరుగుతున్న అవినీతిపై పారిశ్రామికులమైన మేము చైర్మన్‌ను నిలదీస్తే సమాదానం చెప్పలేక తమనూ దాడి చేశారని ఆరోపిస్తూ తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అవినీతికి పాల్పడిన చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పారిశ్రామికవేత్తలు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ శేఖర్‌రెడ్డికి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓలకు వేర్వురుగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోశిక స్వామి, గుర్రం నర్సింహా, గోశిక భిక్షపతి, గోశిక రవి, గోశిక పురుషోత్తం , వనం ధనుం జయ్య, సుంకి రవి, కర్నాటి జనార్ధన్, గోశిక నర్సింహా, గోశిక భాస్కర్,



జెల్లా నారాయణ, గోశిక లక్ష్మయ్య, బత్తుల సుదర్శన్, బాల్యం చంద్రయ్య, గోలి శ్రీనివాస్, గుర్రం మారయ్య, బడుగు కృష్ణ, కడవేరు శంకరయ్య, గోశిక నర్సింహా, గుర్రం వెంకటేశం, గోశిక భాస్కర్, అప్పం జనార్ధన్, కర్నాటి జనార్ధన్, గంజి శ్యామ్‌సుందర్, శివాజీ తదితరులున్నారు.

# మక్త అనంతారం గ్రామానికి బస్సు సర్వీసు ఏర్పాటు

*బీబీనగర్, జూన్ 12 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో ప్రజల అవసరాల కోసం ఉప్పల్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సును బుధవారం ప్రారంభించారు. ఈ బస్సు సర్వీసు సికింద్రాబాద్ నుంచి మక్త అనంతారం గ్రామానికి ప్రతి రోజు నడుపనున్నట్లు ఆర్టీసి సిబ్బంది తెలిపారు. ఆర్టీసి బస్సు సర్వీసును ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ధర్నాబోయిన జంగయ్య, ధర్నాబోయిన కిలందర్, బింగి ఐలయ్య, గ్యార వెంకటేశం, మహిపాల్, కిరణ్, ఎలిమినేటి బస్వారెడ్డి, కనకబోయిన నరసింహా, బండమీది వెంకటేశం, బాలబోయిన మహేష్, మారబోయిన వర్మ, పుట్ట జనార్ధన్, బింగి ధశరథ, అచ ్చయ్య, లక్ష్మయ్య, బాత్కా కృష్ణ, అశోక్, శ్రీశైలం, ఉపేందర్, బాలనర్సింహా, బసవయ్య తదితరులున్నారు.



# పాఠ్య పుస్తకాల పంపిణీ

*బీబీనగర్, జూన్ 12 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగులోని జెడ్పీ ఉన్నన పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సమకూర్చిన పాఠ్య పుస్తకాలను, నోటు పుస్తకాలను, స్కూల్ యూనిఫారాలను బుధవారం వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అలివేలుమంగ, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి సునిత, ఉపాధ్యాయులు రమేష్, మల్లయ్య, విద్యా కమిటీ చైర్మన్ ఎరుకలి నవ్య, సభ్యులు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# ప్రతిభా విద్యార్థినీలను కలెక్టర్ సన్మానము

*చౌటుప్పల్, జూన్ 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని ప్రభుత్వ బాలికల గురుకుల కళాశాలకు చెందిన కె.మైధిలీ, పి.స ్పందనలు తమ ఉత్తమ ప్రతిభ కనపర్చగా, జిల్లా స్థాయిలో రెడ్‌క్రాస్ ఆద్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హన్మంతు కె.జండగే చేతుల మీదుగా ఘనంగా సత్కరించినట్లు ప్రధానోపాధ్యాయులు కె.సరోజమ్మ తెలిపారు.

# ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులతో ఆర్డిఓ సమావేశం

*చౌటుప్పల్, జూన్ 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలోని ట్రిపుల్ ఆర్ నిర్మిస్తున్న నేలపట్ల గ్రామ రెవిన్యూ పరిధిలోని భూ నిర్వాసితులతో బుధవారం ఆర్డిఓ శేఖర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూ నష్ట పరిహారం అందించే విషయంలో ఎలాంటి అపోహలకు పోవద్దన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, సెక్షన్ ఇంచార్జీ శర్మ, ఆర్ఐ సుధాకర్‌రావు తదితరులున్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో 44వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్సీ

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 12:*



జేఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయిలో 44వ ర్యాంక్ సాధించిన అనుములమండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కోరేపాక అంజనేయులు(మాజీ సైనికులు) కుమార్తె కోరేపాక శ్రీజని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలని అకాంక్షించారు. పోటీ పరీక్షల్లో సత్తా చాటి ర్యాంకులను సాధించడం సాధారణ విషయం కాదని, అందుకు ఎంతో పటుట్దల, శ్రద్ద అంతకు మించిన ప్రణాళిక కూడా ఉండాలని, అప్పుడే ర్యాంకు సాధించగలమన్నారు. జాతీయ స్థాయిలో 44వ ర్యాంకు సాధించడం ద్వారా జాతీయ స్థాయిలో ఐఐటీ ఇంజనీరింగ్ చేసే అవకాశం దక్కించుకుందన్నారు.

# సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలి

కోదాడ, ప్రభాతవార్త :



సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా.నీలా సత్యనారాయణ అన్నారు. బుధవారం కళాశాలలో బీటెక్ ఎలక్ట్రికల్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల నుంచి బయటకు వెళ్ళిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు, విద్యా అర్హతలు సంపాదించి కళాశాలకు పేరు తేవాలన్నారు. జూనియర్ విద్యార్థులకు విద్యాసంబంధం విషయాల్లో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఏ స్థాయిలో ఉన్న కళాశాలను అధ్యాపకులను మర్చిపోవద్దన్నారు. కళాశాల అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వర రావు మాట్లాడుతూ .. కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ప్రిన్సిపల్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడకమిక్ డైరెక్టర్ డా.సీ.హెచ్.నాగార్జునరావు, ఏ.వో.కృష్ణారావు, హెచ్.వో.డీలు ఎజాజ్, అధ్యాపకులు శివాజీ, రామకృష్ణ, నాగన్న, ప్రత్యూష, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

కోదాడ, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్యను అందించడమే లక్ష్యమని అన్నారు. శిక్షణ పొందిన అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఇంగ్లీష్ మీడియంలో ప్రభుత్వం 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తుందన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు, పౌష్టికాహారం అల్పాహారం వంటి సదు పాయాలను ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో సమకూరుస్తుందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు మండ లవిద్యాధికారి సలీం షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి, మున్సిపల్ కమీషనర్ రమాదేవి, ఎంపీడీవో పాండు రంగా, హై స్కూల్ ఇంచార్జ్ హెచ్.ఎం.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు

**దేవరకొండ, జూన్12, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఏపి సిఎంగా 4వ సారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా దేవరకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక బస్‌డిపో ఎదురుగా బాణాసంచా కాల్చి నినాదాలు చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల మురళి, గార్లపాటి శ్రీనివాస్, చింతల వాసు, నీల సుమన్, బ్రహ్మాచారి, కండి సత్యం, శ్రీను, పురుషోత్తం, రాజశేఖర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు జరుపుల జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయం చేయాలి

నడిగూడెం,జూన్12,ప్రభాతవార్త :



వానాకాలం సీజన్ ఖుంచి రైతులంతా తమ కుటుంబ ఆరోగ్య అవసరాల నిమిత్తం సేంద్రియ వ్యవసాయం చేయాలని విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త డా.నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సిరిపురం రైతు వేదికలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో మల్లెల రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు సేంద్రియ వ్యవసాయంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 15 రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రసాయన ఎరువులు వాడడంతో భూసారం దెబ్బతింటుందని, పంటు దిగుబడులు తగ్గుతాయని అన్నారు. అంతేకాకుండా ప్రజలు రోగాల పాలవుతున్నారని అన్నారు. సేంద్రియ వ్యవసాయం చేస్తే ప్రయోజనం కలుగుతుందని అన్నారు. భూసారం పెరగాలంటే పచ్చిరొట్ట పంటలు సాగు చేసుకోవాలని జీవన ఎరువులు వాడాలన్నారు. సుభాష్ పాలేకర్ పద్ధతులు అయిన జీవామృతం, ఘన జీవామృతం వాడితే నాణ్యమైన పంట దిగుబడి వస్తుందని అన్నారు. చీడ పిడల నివారణకు వేప సంబంధిత ద్రావణాలు, పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఏడీఏ రాజగోపాల్‌రావు, ఎస్‌బీఐ మేనేజర్ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి రాంపల్లి సతీష్‌కుమార్, రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు కొండారెడ్డి, ఆదర్శ రైతు,వాచికర్ల శేష్‌ఖుమార్, లక్ష్మయ్య, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రాధాన్యతను గుర్తించాలి

నడిగూడెం,జూన్12,ప్రభాతవార్త :



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పండుగ వాతావరణంలో పాఠశాలను ప్రారంభించారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు, జడ్పీటీసీ బాణాల కవితా నాగరాజు, మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్‌కుమార్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించా లని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధిస్తున్నందున పాఠశాలల్లో చేరాలని అన్నారు. మన ఊరు మన బడి పథకం కింద ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు సహకరించాలని కోరారు. సిరిపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు యలమర్తి శౌరి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఏపీయం రామలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఉదయమ్మ, ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి ప్రభాతవార్త:** అనంగిరి మండల పరిధిలోని గొండ్రియాల, ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్య పుస్తకాలు, దుస్తులు బుధవారం పంపిఒణీ చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణ కుమారి, పిఏసిఎస్ చైర్మన్ ఉషా రాణి, హెచ్‌ఎంలు తల్లాడ శ్రీనివాసరావు, సుధాకర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్‌లు జెల్లా అరుణ, సువార్త, పాఠశాల ఉపాధ్యాయులు హామీద్, మల్లి కార్జున్, రావెళ్ల శ్రీను, రమ తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ



# పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభం

నడిగూడెం,జూన్12,ప్రభాతవార్త :



మండలంలో వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బుధవారం పండుగ వాతావరణంలో ప్రారంభించారు. పాఠశాలల ద్వారాలకు, మామిడి తోరణాలను అలంకరించారు. పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. ఈ సందర్భంగా అధికారులు పాఠశాలలను తనిఖీ చేశారు. పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు యూనిఫాం పంపిణీ చేశారు. విద్యాసంవత్సరం క్యాలెండర్‌లో పేర్కొన్న అంశాలను వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడికి పరామర్శ

నడిగూడెం,జూన్12,ప్రభాతవార్త :



మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, నాయకులు ఆయనను పరామర్శించారు. తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న శ్రీనివాస్‌కు ధైర్యం చెప్పారు. నిజాయతీ గల కార్యకర్తగా ప్రజా సమస్యలపై శ్రీనివాస్ నిరంతరం పోరాడుతున్నారని అన్నారు. త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆయనకు మనోధైర్యాన్ని కల్పించారు.

# రైతాంగానికి సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలి

**మునగాల ప్రభాతవార్త:** రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలని, నకిలీ విత్తనాలను నియంత్రించాలని అఖిల రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో మునగాల తహసిల్దార్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర జిల్లా స్థాయిలో వ్యవసాయ ప్రణాళిక నిర్దిష్టంగా ప్రకటించకపోవడం సరి అయిందని కాదని ఆయన అన్నారు. రైతులకు సకాలంఓల విత్తనాలు అందకపోవటంతో రైతాంగం బయట కల్తీ విత్తనాలు కొనుక్కోవలసిన పరిస్థితికి నెట్టివేయబడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత్ రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు మేకల కనకరావు, డివిజన్ నాయకులు ధరావత్ ఐదా, లక్ష్మి నర్సు, డి.రవి, ఉదయగిరి, కామల్ల నవీన్, నాగేష్, బ్రహ్మాం, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఉంది

మోత్కూర్ ప్రభాతవార్త:

విద్యార్థులను క్రమశిక్షణగా తీర్చిదిద్ది విద్యాబుద్ధులు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ ఆవరణలో జరిగిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ప్రభుత్వం మంచి అధ్యాపకులతో విద్యను నేర్పిస్తుందని, తల్లిదండ్రులు కూడా అధిక డబ్బులు వెచ్చించి ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకే పంపించి వారి భవిష్యత్తును కాపాడాలని ఆయన కోరారు. విద్యార్థులకు ఒక విద్యార్థికి సంవత్సరానికి 85వేలు ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, పాఠ్యపుస్తకాలు దుస్తులు ఉచిత మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందించి ప్రోత్సహిస్తుందని తల్లిదండ్రులు ప్రభుత్వం పాఠశాలల్లోనే పిల్లలను చదివింఆచలని ఆయన కోరారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులను పంఫినీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 101 మంది విద్యార్థులకు 99 మంది పాఠశాలలో ఎస్ఎస్సీలో విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడుదామని వారిని సరిదిద్దే బాధ్యత మాదే అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు డాక్టర్ జి.లక్ష్మి నరసింహ రెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, ఎంపీడీవో మనోహర్ రెడ్డి, ఎంఈఓ అమమ పాఠశాల చైర్మన్ డబ్బేటి శైలజ, మున్సిపల్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, లంకల సుజాత, కూరేళ్ళ కుమారస్వామి, హై స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

కట్టంగూర్, జూన్ 12 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తోందని ఈదులూరు ఎంపిటిసి తవిడబోయిన భవాణీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఈదులూరులోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిటిసి భవానీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యాబోధనతోపాటు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలు అమలవుతున్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు సూచించారు. అదేవిధంగా మండలంలోని బొల్లేపల్లి, మునుకుంట్లతోపాటు పలు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల వెంకటేశ్వర్లు, అనంతుల వెంకటేశ్వర్లు, జి. కోటయ్య, షరీఫొద్దీన్, ఎస్. సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కులగనన జరిపి బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి



తిరుమలగిరి ప్రభాతవార్త:

రాష్ట్రంలో కులగణన జరిపి గ్రామపంచాయతీ రిజర్వేషన్లు 42 శాతం పెంచిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు జరిపే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందలు సామేల్‌కు వారి యొక్క నివాసంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత జనాభా లెక్కల్లో కులగణన తోపాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతామని ఎన్నికల హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ ప్రకారం బీసీ సంక్షేమ సంఘం, బీసీలోని అన్ని కులాలు, ఐక్యంగా, సంఘటితమై మద్దతుగా నిలబడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. దానికి ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని, అదేవిదంగా ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్కిల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి ఎంపీ అభ్యర్థులను, ఎమ్మెల్సీని గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, సుంకరి కిరణ్ కుమార్, మేరు సంఘం మండల అధ్యక్షుడు గూడూరు వెంకన్న, మద్దంగుల యాదగిరి, మూల మహేష్ గౌడ్, వంగరి సోమకృష్ణ, తాళ్లపల్లి లింగయ్య, గూడూరు మధు, రామగిరి ఉపేందర్, రామగిరి మహేందర్, తరుణన తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

-జెడ్పిటిసి పుల్లెంల సైదులు

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మాడ్గులపల్లి జెడ్పిటిసి పుల్లెంల సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశ:ఆలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుకలు ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు నాణ్యమైన ఉచిత విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్య మన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలు కలిగి శిక్షణ పొందిన ఉపాధ్యా యులు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఇంగ్లీషన మీడియం బోధనతో ప్రభుత్వం 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న అల్పాహారం ఇతర సదుపాయాలను ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో సమకూరుస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.



## ముస్లిం మైనారిటీ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

డిండి,జూన్ 12, ప్రభాతవార్త



డిండి మండల కేంద్రంలో ముస్లిం మైనారిటీ నూతన కమిటీని బుధవారం స్థానిక షాదీఖానాలో గౌరవ అధ్యక్షుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్ రషీద్, అధ్యక్షులుగా షేక్ ఉమర్, ఉపాధ్యక్షులుగా షేక్ చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఖయ్యూమ్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ నజీర్, కోశాధికారిగా షేక్ ఇస్మాయిల్, ముఖ్య సలహాదారులుగా మహమ్మద్ హఫీజ్, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ మైనోద్దీన్, షేక్ అన్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ పీర్ మహమ్మద్, మహమ్మద్ అబ్దుల్ కలీం, సలీం, అయ్యుబ్, బాసిద్, గౌస్, అబ్దుల్లా, షౌకత్, అఫ్సర్, అఫ్రోజ్, అలీమ్, జహీర్, హుస్సేని, బాబా, జాకీర్, సమీర్, ఫసీన్, సోహెల్, మెహరాజ్, సిరాజ్, నసీర్, అన్వర్, మోసిన్, ఆసిఫ్, సద్దామ్, షరీఫ్, ముజ్జు పాల్గొన్నారు.

## ఒకటి రెండు వార్డులలో మున్సిపల్ చైర్మన్ పరిశీలన

తిరుమలగిరి, ప్రభాతవార్త :




తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఒకటి రెండు వార్డులలో ఎక్కడెక్కడ సీసీ రోడ్లు, మురుగు కాలువల ఏర్పాటు చేయాలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, అధికారులతో కలిసి వీధులను పరిశీలించారు. ఆమె వెంట తిరుమలగిరి మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు, ఎల్సోజు నరేష్, గంగులోతు భాస్కర్, చిరబోయిన హనుమంతు, రేణుక, మున్సిపాలిటీ కమీషనర్ రామదుర్గారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఖదీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

వేములపల్లి ప్రభాతవార్త:

విద్యతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని శెట్టిపాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో విద్య నభ్యసించి పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామానికి చెందిన బంటు మధు విద్యార్థి గురుకుల పాఠశాలలో 10/10 జీపిఎ సాధించచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మాజీ సర్పంచ్ కట్టా మల్లేష్ గౌడ్ విద్యార్థి బంటు మధుతో పాటు తల్లిదండ్రులను శాలువా కప్పి సత్కరించి మిటాయి తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాల్లో విద్యను అభ్యసించి మంచి మార్కులు సాధించడం శెట్టిపాలెం గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురప్రముఖులు పాల్గొన్నారు.



# బేగంపేటలో కుక్కల దాడులలో 13 గొర్రెలు మృతి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ముగ్గురు రైతులకు సంబంధించిన 13 గొర్రెలు కుక్కల సామూహిక దాడిలో మృతి చెందాయి. బుధవారం బాధిత రైతులు తమ గోడను వెళ్ళబుచ్చారు. చిమ్మిరాజు, గోనే కనకయ్య, గోనె యాదగిరిలు తెలిపారు. సుమారు రూ.2లక్షల విలువైన జీవాలు మృతి చెందినట్లు వారు తెలిపారు. నష్టపోయిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

# వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణంలోని సబ్ రిజిస్టరన కార్యాలయం సమీపంలో వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన సంఘటన బుధవారం ఉదయం జరిగింది. వివరాలిలా... ఉదయం 5 గంటల ప్రాంతాన కూనోజు భారతమ్మ(60) ఇంట్లో నిద్రిస్తుండగా డోరు కొట్టినట్లు శబ్దంరాగా ఎవరని వృద్ధురాలు అడగగా డాక్యుమెంట్ పని మీద వచ్చాను అని అతను అనడంతో డోర్ తెరవడంతో గుర్తుతెలియని దుండగుడు ఇంట్లో చొరబడి ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోయినట్లు బాధితురాలు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దొంగను పట్టుకున్న గ్రామస్తులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో దొంగతానికి పాల్పడిన వ్యక్తిని గమనించి స్థానికులు బంధించి పోలీసులకు అప్పగించిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అనాజీపురం గ్రామానికి చెందిన అయ్యాడపు ఉపేందర్ రెడ్డి ఇంటికి తాళం వేసి ఉన్న విషయాన్ని గమనించిన గుర్తు తెలియని ముగ్గురు దుండగులు బుధవారం తెల్లవారు జామున దొంగతనానికి పాల్పడ్డారు. ఇంట్లో నుంచి శబ్దాలు రావడంతో గమనించిన గ్రామస్తులు పట్టుకోవడానికి ప్రయత్నించగా ఇద్దరు పారిపోగా ఒకరిని పట్టుకొని చెట్టుకు కట్టేసి విచారించగా భువనగిరి టౌన్ అని తెలిపినట్లు సమాచారం. అనంతరం గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దుండగుడిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

డిండి, జూన్ 12,ప్రభాతవార్త



మండల పరిధిలో పనిచేయుచున్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మండల వనరుల కేంద్రములో ఉచిత పాఠ్యపుస్తకములు, నోట్ బుక్స్ మరియు యునిఫార్మ్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ఎంపిపి మాధవరం సునీతా జనార్దన్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యలభిస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్నిరకాల వసతులతోపాటు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, వనరులను విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ఉన్నది కావున ప్రైవేట్ పాఠశాలలపై మొగ్గు చూపకుండా విధ్యార్ధులు ప్రభుత్వ పాఠశాలలలో జాయిన్ కావలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు బూషిపాక వెంకటయ్య, ఎ.టి.రాధికాకృష్ణ, ఎంపిడిఓ డానియేల్, మండల విద్యాధికారి సామ్యానాయక్, ఎపిఎం పురుషోత్తం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు ధ్యానబోయిన రమేష్ ఆధ్వరనంయలో నల్ల బ్యాడీలతో నిరసన చేపట్టి, ఫోటోగ్రాఫర్లపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెళ్లిలకు, ఫంక్షన్‌లకు ఫోటోలు, వీడియోలు తీసే క్రమంలో కస్టమర్ల బంధువుల కొందరు సెల్ ఫోన్లలో ఫోటోలు తీయాలని డిమాండ్ చేస్తూ, ఒక వేళ ఫోటోలు తీయకుంటే భౌతిక దాడులకు ప్పాలడుతున్నారని, అలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని, ఫోటోగ్రాఫర్లపై దాడులు జరిగితే ఊరుకునేది లేదని, దయచేసి కస్టమర్లు కూడా సహకరించాలని మండల యూనియన్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు ఏశాల శారద, జిల్లా కార్యదర్శి ఆకుల రమేష్, జిల్లా ప్రచార కార్యదర్శి పసుల సత్యనారాయణ, మండల గౌరవ అధ్యక్షుడు ఏశాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి కసరబోయిన నాగరాజు, కోశాధికారి భూక్య రమేష్, ధ్యానబోయిన నర్సింహులు, కొలనుపాక కొండల్, పబ్బోజు సురేందర్ చారి, ఆకుల శ్రీనివాస్, నునావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ దశమ వార్షికోత్సవలకు ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ఆహ్వానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో వేంచేసిఉన్న కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ దశమ వార్షిక బ్రహోస్ఏత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు స్వగృహంలో, యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ లక్ష్మీనరసింహా చార్యులు వారికి హయగ్రీవ దేవస్తానం



వారి స్వగృహం వద్ద, రాజాపేట ఎస్సై సుధాకటిన రెడ్డి, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు ఉప్పల రమేష్‌లను కలిసి శ్రీ స్వామివారి దశమ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను దేవస్థానం వైస్ చైర్మన్ రాచకొండ స్వామి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 14వ తేదీ శుక్రవారం 11 గంటలకు జరిగే శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్ కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వల్లకాటి బాబురావు, కమిటీ సభ్యులు బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, కట్కం సంతోష్, చిన్న బాల సిద్ధులు, చిప్ప సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

## -పాఠ్యపుస్తకాల, ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుల ఆహ్వానం మేరకు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు, స్థానిక ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వము అందిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫామ్‌లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఉచిత నోట్ బుక్స్ పంపిణీ, ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన ఆటస్థలము, విద్యార్థి సమగ్ర వికాసానికి అధిక ప్రాధాన్యత, ప్రతి విద్యార్థిపై నిరంతర పర్యవేక్షణ, ఉదయము, సాయంత్రం వేళల్లో అల్పాహారము, అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వరనంయలో పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చి దిద్దడం, విస్తార పఠనం కొరకు విలువైన పుస్తకాలతో గ్రంథాయల నిర్వహణ లాంటి కార్యక్రమాల గురించి గ్రామ ప్రజలకు



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం మాజీ చైర్మన్ ఎదునూరి మల్లేశం, ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీకాంత్, బొల్లెపల్లి అశోక్, అనిత, కృష్ణవేణి, సంఘ బంధం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాగాయత్ భువనగిరి యందు విద్యార్థులకు ప్రభుత్వంచే సరఫరా చేయబడిన ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నందున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ కూడా షూస్, టై, బెల్టులను దాతల సహాయంతో త్వరలోనే అందజేయుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వానాకాలం నుండే కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

## తుమ్మల వీరారెడ్డి



*నార్కట్‌పల్లి, జూన్ 12 ప్రభాతవార్త*

ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల ప్రకారం కౌలు రైతులకు ఈ వానా కాలంనుండే కౌలు భరోసా ఇవ్వాలని , వర్షాకాలం మొదలైన సందర్భంగా వెంటనే రైతు భరోసా అందజేసి రాష్ట్ర ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని ఆచటుకోవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు చింతపల్లి బయ్యన్న ఆధ్యక్షతన నిర్వహించిన మండల కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హ ఆజరయి మాట్లాడారు.పంట కాలం మొదలౌతున్నందున రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీ పై అందించాలని, అదేవిధంగా నకిలీ విత్తనాలను నకిలీ పురుగుమందులనుయ అరికట్టాలని అన్నారు.వ్యవసాయ అధికారులు భూపరీక్షలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించి ఏ భూమిలో ఎటువంటి పంటలను వేసుకోవాలి సూచించడంతో పాటు గతంలో పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలను పరిష్కరించి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫి చెలించాలని కోరారు.జిల్లాలోని అన్ని మండలాలలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్, ఎస్.కె.నన్నే సాబ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, సోమనబోయిన సైదులు, కట్ట రామచంద్రం, బలవంత రెడ్డి, మంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అపన్న హస్తం ముఖ్యమంత్రి ఎల్ఓసి

### బాధితుడికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త:** పేదలకు అపన్నహస్తం ముఖ్యమంత్రి ఎల్ఓసి అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్‌లో కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన పసాల కరుణాకర్ కుమారుడు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ జాయిన్ అవ్వగా సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి కోసం ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధికి మంజూరు చేయవలసిందిగా కోరడమైనది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చికిత్స నిమిత్తం మంజూరు అయిన 1,10,000 విలువల గల ఎల్ఓసి కాపీను బుధవారం నకిరేకల్ పట్టణంలో పన్నాలగూడెం వద్ద బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి ఎల్ఓసి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే వేముల వీరేశంకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికను నిర్వహించాలి: అరూరి శ్రీశైలం

*చిట్యాల రూరల్, జూన్ 12, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి ఎన్నికలను ప్రజాస్వామ్యహితంగా నిర్వహించాలని ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు అరూరి శ్రీశైలం కోరారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నిబంధనల మేరకు మే నెలలోనే ఓటర్ లిస్టును అందజేయాల్సి ఉండగా ఇప్పటి వరకు ఓటర్ లిస్టు ప్రకటించకుండా ఎన్నికల నోటిఫికేషన్ వేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలను నిర్వహించాలని ఆయన సంబంధిత శాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఆ గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం మాజీ చైర్మన్ గడ్డం సూర్యప్రకాష్‌రెడ్డి, నాయకులు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాతి శ్రీనివాస్, చిర్రబోయిన రవి, పైళ్ళ రఘుమారెడ్డి, దేవిరెడ్డి సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల రూరల్, జూన్ 12, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన ఎడ్డం మహేష్ మంగళవారం మృతి చెందాడు. బుధవారం టిపిసిసి కార్యనిర్వహక మాజీ కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ. 5వేలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన వెంట డిసిసి ఉపాధ్యక్షుడు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, నాయకులు నాగంపల్లి కిషోర్ కుమార్, రాచమల్లజానయ్య, జనార్ధన్, దశరథ,శేఖర్, శ్రీనివాస్, నర్సింహ్మా, ప్రవీణ్ తదితరులున్నారు.

# సొంత ఖర్చులతో విధి లైట్లు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ వర్ర వెంకట్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 12:*



హాలియా మున్సిపాలిటీలోని 11వ వార్డులో తన సొంత ఖర్చులతో విధి లైట్లను వార్డు కౌన్సిలర్ జిల్లా కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడిన్ద ఏర్పాటు చేశారు. 11వ వార్డు నిర్మలా స్కూల్ రోడ్డు, జానారెడ్డి నగర్, రామచంద్రనగర్‌లో ఇటీవల నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి స్థంబాలు వేయించడంతో తన సొంత ఖర్చులతో బుధవారం మున్సిపాలిటీ విద్యుత్ సిబ్బంది సహాయంతో విధి లైట్లను ఏర్పాటు చేసినట్లు వర్ర వెంకట్‌రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఘన సత్కారం

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 12 ప్రభాతవార్త*

నల్లగొండ, వరంగల్, ఖమ ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను బుధవారం బిసి యువజన సంఘం నియోజవకర్గ అధయ క్షులు వీరమల్ల కార్తీక్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగాపురం సాయి, పందుల కార్తీక్ తదితరులున్నారు.

# ప్రభుత్వ విప్ వ్యక్తిగత సహాకుడు బలరాం జన్మదిన వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తిగత సహాయకులు కంచర్ల బలరాం జన్మదిన వేడుకలు బుధవారం యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్, ఇతర కాంగ్రెస్ నాయకులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.




# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

*కేతేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల యంపిపి పెరుమాళ్ళ శేఖర్, యంఈఓ యం. నాగయ్య, హెచ్‌ఎం నర్సి రెడ్డి, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు, ఎస్ఐ శివతేజ, మండల ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భూముల లీజు బహిరంగ వేలం

*నార్కట్‌పల్లి, జూన్ 12 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన వ్యవసాయ భూముల లీజు హక్కులు 20.06.2024 నుండి 31.03.2025 వరకు హక్కులకు సంబంధించిన బహిరంగ వేలములను ఈ నెల 15న ఉదయం 10 గంటలకు స్వామి వారి మహామండపంలో నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార ఒక ప్రకటనలో తెలిపారు. చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెం గ్రామాలలోని సర్వే నెం.3,282,54,283,77,220,4,490,491, 799, 800, సర్వే నెంబర్లలో గల భూముల హక్కుల వేలంపాటకు సంబంధించిన ఇతర వివరాల కొరకు దేవాలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు చరవాణి - 9100023701,702 ల పై సంద్రించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

### ఎంపిటిసి సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మయ్య



**చిట్యాల రూరల్, జూన్ 12, ప్రభాతవార్త:** తల్లిదండ్రులందరూ తమ పిల్లలను అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల ఎంపిటిసి సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మయ్య కోరారు. చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా దుస్తులు, పుస్తకాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులందరికీ ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యాబోధన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్‌ఎం సైదులు ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, ఆంజనేయులు, కాటమయ్య, లింగారెడ్డి, నాయకులు పానుగుళ్ళ బుచ్చిరాములు, పానుగుళ్ళ దశరథ, జోగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# స్కూలు బ్యాగు బహుభారం!



- నర్సరీ, ఎల్కేజీల్లోనే కేజీల కొద్దీ పాఠ్యపుస్తకాలు
- లేత వయసులో స్కూల్ బ్యాగ్ మోయలేక కుంగిపోతున్న చిన్నారుల భుజాలు
- ప్రైవేటు పాఠశాలలో అమలు కాని జీవో నెంబర్ 22
- పర్యవేక్షించని విద్యాశాఖ అధికారులు
- స్కూలు యూనిఫామ్, బెల్టు, టైలు యథేచ్ఛగా అమ్మకాలు
- ఇవేమీ పట్టించుకోకుండా రెన్యువల్ చేస్తున్న అధికారులు
- ఫీజుల మోతతో బెంబేలెత్తుతున్న తల్లిదండ్రులు
- ఫైర్ సేఫ్టీ ప్రైవేట్ పాఠశాలలో ఉందా?
- నిరంతర తనిఖీలు జరుగుతున్నాయా లేవా?

**శాలిగౌరారం ప్రభాతవార్త :** పిల్లలను ఉన్నత స్థానంలో చూడాలని తల్లిదండ్రులు కలలు కంటారు కానీ ప్రైవేటు పాఠశాలలో చదువును అమ్ముతున్నారు. వారి చదువుల కోసం ఎన్నో ఆశలతో మంచి బడుల కోసం తల్లిదండ్రులు అన్వేసిస్తారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా స్కూలు ఫీజుతోపాటు, డజన్ల కొద్ది పుస్తకాలు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పసి వయసులోనే చిన్నారులు బండెడు పుస్తకాలు యోయాల్సి వస్తుంది. ఈ పుస్తకాల బ్యాగులు మోయలేక వారి లేత భూజాలు కుంగిపోతున్నాయి. నిరంతర తనిఖీలు ప్రవైటు పాఠశాలలో విద్యాధికారులు జరుపుతున్నారా లేదా అని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలు ఉపయోగించాలి. రెండు మూడు అంతస్తు భవనాలలో రైలింగ్ ఉండాలి, దానివల్ల పిల్లలు కింద పడకుండా జాగ్రత్తగా ఉండడానికి అకకాశం ఉంటుంది. ఈ నిబంధనలు ఎంతవరకు పాటిస్తున్నారో తెలియడం లేదు.

## 2017లో జీవో ఏం చెప్తుంది!

విద్యార్థుల వీపుపై బండెపు బరువు తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2017లో జీవో నెంబర్ 22ను విడుదల చేసింది. దీని ప్రకారం ఒకటి నుండి రెండో తరగతి విద్యార్థులకు పుస్తకాల బరువును కిలోన్నర వరకు మాత్రమే ఉండాలి. మూడు నుండి 5వ తరగతి వరకు రెండు నుండి మూడు కిలోలు, ఆరు నుండి ఏడవ తరగతి వారికి నాలుగు కిలోలు, 8,9 తరగతి వారికి నాలుగు, ఐదు కిలోలు, పదవ తరగతి వారికి ఐదు కిలోల బరువు మాత్రమే ఉండాలని సూచించింది. ఎన్సీఈఆర్టీ ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన పుస్తకాలు వినియోగించాల్సి ఉంటుంది. హోంవర్క్ పేరిట ట్యూషన్లు స్పెషల్ క్లాసులు పెట్టకూడదు. ఆటపాటలతో చదువ సాగించాలి. విద్యార్దులకు వాటర్ బాటిల్ బరువు లేకుండా పాఠశాలలోనే మంచినీరు అందించాలి. ఐదవ తరగతి వరకు హోంవర్క్ ఉండకూడదని జీవోలు పేర్కొన్నారు. అయినా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో జీవో అమలుకు నోచుకోవడం లేదు.

## మోతాదును మించిన పుస్తకాల బరువు

నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు 405 వరకు ఉంటాయి. వాటిలో 40 వేల మంది విద్యార్థుల వరకు విద్యను అభ్యసిస్తున్నారు అని అంచనా. ఈ పాఠశాలలో ఒకప్పుడు ఆరు సబ్జెక్టులకు ఆర నోట్ బుక్స్‌తో పాటు ఒక రఫ్ బుక్ ఉండేది. కానీ ఇప్పుడు సబ్జెక్టుకు ఒక రఫ్ బుక్‌తో పాటు గైడ్లు, డ్రాయింగ్ స్క్రాప్‌బుక్స్, రికార్డులు, డైరీలు కలుపుకొని కిలోల కొద్ది పుస్తకాలను స్కూలు బ్యాగుల్లో మోసుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది రోజు 10 కిలోల బరువు కంటే ఎక్కువగా చిన్నారులు తమ భూజాలపై మోస్తున్నారు. అంతేకాక ఒకటి రెండు అంతస్తులు బిల్డింగులు ఎక్కి క్లాస్ రూమ్ వరకు వెళుతుండడంతో చాలామంది పిల్లలకు వెన్నునొప్పి జాయింట్ పెయిన్ బారిన పడుతున్నారు. దీంతో విద్యార్థుల శారీరక



ఎదుగుదలపై ప్రభావం పడుతుంది.

## మానసిక నిపుణులు ఏమంటున్నారు!

మానసిక నిపుణుల ప్రకారం అధిక బరువు మోయడంతో పిల్లల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని, బరువుతో మానసిక ఆందోళనకకు గురవుతారు. త్వరగా అలసిపోయి చదువుపై శ్రద్ధ పెట్టలేరని చెప్తున్నారు. అదేవిధంగా నడుము, వెన్ను, కండరాల నొప్పి వచ్చే ఆస్కారం ఉంటుంది అని వయసుకు తగిన బరువును మాత్రమే మోయాలని మానసిక నిపుణులు చెప్తున్నారు.

## ప్రైవేటు స్కూళ్లలో ప్రచార ఆర్భాటాలు!

ప్రైవేట్ స్కూలు తమ పాఠశాలలను పబ్లిటీ చేసుకోవడానికి రకరకాలుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ మధ్య కొత్త ట్రెండు మొదలైంది. సినిమా టీవీ కళాకారులను రప్పించి వార్షికోత్సవం పేరుతో తమ పాఠశాలను ప్రచారం చేసి పిల్లలను, తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. దీనికి లక్షల్లో ఖర్చు అవుతుందని అంచనా. ఇది కూడా పిల్లల తల్లిదండ్రుల మీద మోపెయ్యడం గమనర్హం. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం కొస మెరుపు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామ్యేలు



**శాలిగౌరారం, ప్రభాతవార్త :** శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మందుల సామ్యేలు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడారు. ఊరు ఉన్న కాడ బడి ఉండాలి. బడి ఉన్న కాడ పిల్లలు ఉండాలి కాబట్టి ఉపాధ్యాయులు, మంచి విద్యాబుద్ధులు చెప్పి పిల్లలను ఇంజనీర్లు, డాక్టర్‌లుగా దేశానికి ఉపయోగపడే విధంగా తయారు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖను పటిష్ట పరచడానికి కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి లీడర్ ఒక విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. నేను గతంలో 50 మంది విద్యార్థులను చేర్పించే వాడినని తెలిపారు. ఎంఈవో, డీఈవోలు ఇస్తేనే ప్రైవేటు స్కూల్‌లకు పర్మిషన్ వస్తుందని అన్నారు. విశాలమైన ఆటస్థలాలు ప్రైవేటు పాఠశాలలో ఉండవని, నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత గుర్తించాను కాబట్టే అని నఅన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫాం, పుస్తకాలను విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మందులు సైదులు, జడ్పీటీసీ, ఎంఈవో నాగయ్య, ఎంపీడీవో లక్ష్మయ్య, ఉపాధ్యాయులు లింగారెడ్డి, వెంకన్న, ఎం.రాములు, కే.రాములు, శ్రీను, పొడిచేటి శంకర్, యాదగిరి, అంజయ్య, బాబు, అటెండర్ వెంకన్న, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యాలు తలెత్తకుండా చూడాలి





## అన్నదాన సత్రంలో వెయ్యి మంది భోజనం చేసేలా ఏర్పాట్లు

## యాదాద్రి ఆలయ అధికారులతో ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి ఆలయ అధికారులతో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధిపై భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఈ సమావేశంలో మాట్లాడారు. దర్శనం చేసుకుని బయటకు వచ్చేటువంటి భక్తులకు తాత్కాలిక షెడ్డు నిర్మాణంతో వారు ప్రశాంతంగా ఉంటున్నారని, ఈ విషయం పట్ల ఆలయ అధికారులకు అభినందనలు తెలిపారు. అదేవిదంగా మరికొన్ని చోట్ల మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా గిరిప్రదక్షిణ చేసే వారికి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. డార్మెంటరీ హాల్‌లో పడుకునే వారి సంఖ్య ఎక్కువ ఉండేందుకు హాల్ పెంచుతున్నట్లు తెలిపారు. అన్నదాన సత్రంలో 1000 మంది భక్తులు భోజనం చేసేవిదంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాంతో పాటు కొండపైన ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు గూడూరు టోల్ గేట్ నుండి రాయగిరి కమాన్ వరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. మెట్ల మార్గంపై సోలార్ షెడ్ నిర్మాణం చేసి నీటి సౌకర్యంతో పాటు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయలంలో సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని, వారికి ఒక డ్రెస్ కోడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. దాంతోపాటు యాదాద్రిలోని పలు కూడళ్లలో స్వామివారి పేరట్తఓ నామకరణం చేయాలని సూచించారు. భక్తులకు ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తే ఎక్కువ భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు. ఎల్ఈడీ స్క్రీణన ద్వారా ఆలయంలో జరిగే పూజలను ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అదేవిధంగా మీడియా వారికి మీడియా పాయింట్ కూడా ఏర్పాట్లు చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కర్‌రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఆలయ క్రపధాన్చాకులు నరసింహాచార్యులు, ఆలయ ఏఈవోలు రామ్మోహన్ రావు, రమేష్ బాబు, రఘు, కృష్ణ, శ్రవణ్‌కుమార్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఏంకొనేటట్టు లేదు... తినేటట్టు లేదు..



## పెరుగుతున్న ధరలు

## ఆందోళనలో ప్రజలు

**నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:** అన్ని వస్తువుల ధర రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇంటి అద్దెలు, బియ్యం, పప్పులు, ఉప్పులు, నూనెల వంటి నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయాలు, చికెన్,మటన్, చేపలు, కోడిగుడ్ల ధరలతో ఉక్కిరిబిక్కిరివుతున్నారు. వీటికి తోడు పిల్లల చదువుల భారం పేద, మద్యతరగతి ప్రజలకు పెద్ద ఎత్తున పడుతోంది. జూన్ వచ్చిందంటే చాలు గుండెల్లో దడపుడుతోంది. చాలీచాలనీ వేతనాలతో బతుకీడుస్తున్న సామాన్య, పేద ప్రజలు ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ధరలతో కడుపునిండా బోజనం కూడా చేసే పరిస్థితి లేదు. మరోవైపు పిల్లలకు నాణ్యమైన విద్యనందించే అవకాశాలే లేకుండా పోతున్నవి. చదువుకునే పరిస్థితి ఇప్పుడు చదువు"కొనే" విధంగా మారింది.

### 25శాతం వరకు పెరిగిన ధరలు ..

పిల్లలను పాఠశాలలు, కళాశాలల్లో చేర్పిస్తే వేలు, లక్షల్లో ఫీజులు చెల్లించాల్సి రావడమే కాకుండా పుస్తకాలు, నోట్‌బుక్‌లు, బ్యాగ్‌లు,యూనిఫామ్స్, బెల్ట్ షూస్ ఇలా అవసరమైన ప్రతి వస్తువు ధరలు గత ఏడాదిలో పోల్చితే ఈ యేడు 20 నుంచి 25శాతంపెరిగాయి. వాటిని కొనేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, ఈ యేడు నుంచి షూ కూడా ఉచితంగా అందిస్తుండగా, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చేర్పించే తల్లిదండ్రులకు ఆ భారం తప్పడం లేదు. మరోవైపు వ్యవసాయదారులకు పంటలు సాగు చేసేందుకు పెట్టుబడులు కూడా ఈ జూన్ మాసంలోనే అవసరమవుతుండడంతో రైతులు కూడా అటు పెట్టుబడులు, ఇటు పిల్లల చదువుల కోసం డబ్బుల కోసం నానా అవస్థలు పడుతున్నారు. మరో వైపు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఏయేటికాయేడు ఆ సంస్థల నిర్వహణ ఖర్చులు పెరుగుతుండడంతో నిర్వహకులు ఫీజులను అదే స్థాయిలో పెంచుతున్నారు. దీనితో సాధారణ ప్రైవేట్ పాఠశాలల నుంచి మొదలుకొని కార్పొరేట్ సంస్థల్లో విద్యార్థుల ఫీజులను ఈ యేడు 25 నుంచి 30శాతం పెంచారని, ఫీజుల భారం మోయలేకపోతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సరీ, ఎల్‌కేజి నుంచి ఏ తరగతి విద్యార్థికైనా రూపాయలు పదివేలకు పైగానే ఫీజులు ఉండగా, తరగతులను బట్టి కార్పొరేట్ విద్యాసంస్థల్లోనైతే లక్షల్లోనే ఫీజులు, డొనేషన్లను తీసుకుంటున్నారు. ఓ వైపు పెరుగుతున్న నిత్యావసరాలు, కూరగాయలు వంటి ధరలు, మరోవైపు పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు, ఇంకో వైపు వ్యవసాయానికి అయ్యే ఖర్చులు ఇలా అన్నీ కూడా జూన్ మాసంలో వచ్చి పడుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించే చర్యలు తీసుకోవడంతోపాటు ఫీజుల నియంత్రణపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, జూన్12, ప్రభాతవార్త: దేవరకొండ పట్టణంతో పాటు మండలంలో గ్రామాలలో పలు కార్యక్రమాలలో బుధవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. పట్టణంలోని భాగ్యలక్ష్మి నగర్‌లో నూతనంగా నిర్మించిన కిడ్జి ప్రైవేట్ పాఠశాలను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. కొండ భీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన 57 మంది లబ్దిదారులకు పట్టాల పంపిణీ చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి జూలై 12 వరకు పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం) ను అకస్మాత్తుగా తనిఖీ చేసి పాఠశాల స్థితిగతులను పరిశీలించారు. త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయించి, కావలసిన సదుపాయాలను కల్పిస్తామని అలాగే మైనార్టీ గురుకుల కళాశాల కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్ ఆర్అండ్ డబ్ల్యూ, ట్రైబల్ వెల్ఫేర్, ఈడబ్ల్యూ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, నియోజకవర్గంలో ఉన్న వివిధ గ్రామాలలో నీటి సమస్యల గురించి చర్చించారు. మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో బొడ్రాయి నాభిశీల తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలోని పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు అందుబాటులో ఉండి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపిపి నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పిటిసి మార్పాకుల అరుణ, సిపిఐ నాయకులు పల్లా నరసింహారెడ్డి, తాటికోల్ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షుడు యునుస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్




మిర్యాలగూడ, జూన్ 12 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగామిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు,పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమాధ్యంలో విద్యాబోధనతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అమ్మ అదర్శపాఠశాల కమిటిల సహకారంతో తరచుగాపాఠశాల కార్యక్రమాలపై సమీక్షించి మెరుగు పర్చేందుకు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఉన్నత పాఠశాలల స్వీపర్లకు నేనే సొంతనిధులతో జీతాలు చెల్లించేందుకు నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా పరిశీలించి చదువులో వెనుకబడిన వారిని గుర్తించి మెరుగుకు చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు ఎప్పకటిప్పుడు సమాచారం చేరవేసి విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, తహశీల్ధార్ హరిబాబు, ఇంచార్జి డిఇ ఆదినారాయణ, ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంఇఓ బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయులు లావూరి బాలునాయక్, వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ నాగమణి, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మైబెలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ, జూన్ 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ బిసి,ఎస్సి,ఎస్టి, మైనార్టీల సంఘాల అధ్వర్యం లోపట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తొత్తులుగావ్యవహరిస్తున్నారని అరోపించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాల అవరణలోనే పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, షూస్, బెల్ట్లు యూనిఫామ్అధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రైవేట్ పాఠశాలల అక్రమ దందాలపై సమీక్ష సమావేశాన్నినిర్వహించి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో తాళ్లపల్లి సురేష్, పోలగాని వెంకటేష్గౌడ్,మండల మైనార్టీసెల్ అధ్యక్షులు మహ్మద్ గౌస్, వెంకటేశ్వర్లు, సైదరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# చెరువు శిఖం భూములను అక్రమిస్తే కఠిన చర్యలు

## దళారులను నమ్మి మోసపోవద్దు

## -మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్రావు

*మిర్యాలగూడ, జూన్ 12 ప్రభాతవార్త*

రెవిన్యూ కార్యాలయాల్లో సర్టిఫికెట్ల కోసం దళారులను నమ్మిమో సపోవద్దని మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్రావు అ న్నారు.స్థానిక అర్డీఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రెవిన్యూ కార్యాలయంలోకుల, అదాయ ఇతర ధృవీకరణపత్రల కొరకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే మూడు రోజుల్లో అందజేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములను అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల సహకారంతో భూములను కాపాడుతామని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుక, మట్టితరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మీ సేవా



కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మాత్రమే చెల్లించాలన్నారు.అధిక ధరలు తీసుకుంటే చట్టరీత్యా చర్యలు చేపడుతామన్నారు. వ్యవసాయ బోర్లు వేసే రైతులు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. మిర్యాలగూడ రెవిన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ ఉదయం 9గంటల నుంచి అందుబాటులో ఉంటారన్నారు. ఈ సమావేశంలో తహాశీల్దార్లు హరిబాబు, జవహర్లాల్, ఏఒ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


# గుట్కా, పాన్మసాలా స్థావర్థాలపై పోలీసులు అకస్మికంగా దాడి

## రూ.12లక్షల విలువ గల గుట్కా పట్టివేత

## డిఎస్పి రాజశేఖర్రాజు

*మిర్యాలగూడ, జూన్ 12 ప్రభాతవార్త*

జిల్లా ఎస్పి అదేశాల మేరకు గుట్కా అక్రమ నిల్వలపై నిఘా వేసి మిర్యాలగూడ ఒన్టౌన్ పోలీస్స్టేషన్ పరిధిలోని పెద్దబజార్లో రూ.12లక్షల విలువైన గుట్కా,పాన్మసాలాలు పట్టుకొని గోపారపు రాజు, అకుతోట నర్సింహ్మాలపై కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్రాజుతెలిపారు. బుధవారం స్థానిక డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ నిషేదిత గుట్కాలను విక్రయిస్తేకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మంగళవారం రాత్రి మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్రాజు అధ్వ ర్య ంలో గణేష్మార్కెట్లో ఉన్న దుకా ణాల్లో దాడులు నిర్వహి ంచి ఈ దాడుల్లో ఓంట్రేడర్స్ దుకా ణంలో రూ.1,2 9,76 3,సాయి ట్రేడర్స్ దుకాణంలో రూ.11,22,818 విలువ గల నిషేదిత గుట్కాలు, పాన్మాసాల ప్యాకెట్లను స్వాధీనం చేసుక ున్నట్లు పేర్కొన్నారు.ఈ దాడుల్లో ఒన్టౌన్ సిఐ సుధాకర్, ఎస్ఐ శేఖర్, కానిస్టేబుళ్లు ఎస్ .వె ంకటేశ్వర్లు, నాగరాజు, మీనా తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే సామాజికాభివృద్ధి

## - జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి

*హుజూర్నగర్రూరల్ జూన్ 12 ప్రభాతవార్త*

విద్యతోనే సామాజికాభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. బుధ వారం హుజూర్నగర్ మండ లపరిధిలోని అమరవరం గ్రామంలో మనఊరు మన బడి కార ్యక్రమాని ్న నిర ్వహి ంచారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మండల విద్యాధికారి సైదానాయక్, ఇంఛార్జ్ తహాసిల్దార్ నాగేందర్,మండల అభివృద్ధి అధికారి లావణ్య పాల్గొని పాఠశాలలో విద్యార్థినీ విదా ్యర్థులకు ప్రభుత ్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలను, ఏకరూప దుస్తులను పంపిణీచేశారు. అనంతరం జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఉన్నత విద్యార్హతలు, మంచి బోధన నైపుణ్యంతోపాటు విషయ పరిజ్ఞానం ఉంటుందన్నారు. వ్యక్తి వికాసానికి, సర్వతోముఖాభివృద్ధికి విద్య దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు వివిద రంగాల్లో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే రోజుల్లో విద్యారంగానికి బడ్జెట్లో



అధిక నిధులు కేటాయించాలన్నారు. తెల ంగాణ రాష్ట్ర ప్రభుత ్వం గురుకుల విధానానికి స్వస్తి పల కాలనే ఆలోచన సరైంది కాద న్నారు. ప్రాచీన విద్యా విధానం కాలం నుండే గురుకుల విధానం అమల్లో ఉండేదని గురు కులాల్లో ఉండే పిల్లలను గురువులు తమ సొంతబిడ్డల వలె చూసుకునే వారన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపిపి సింగతల సైదమ్మ, ఆదినారాయణరెడ్డి, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్,ఉపాధ్యాయులు విజయ్కుమార్, పురుషోత్తం, సోమశేఖర్, లింగయ ్య, ఏపిఎం చీకూరి స్వరూప, పరిమళ, ఐకెపి సిబ్బంది సంధ్య, నాగమణి, విద్యార్థులు, విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# బంగారం దొంగల అరెస్: 8 తులాల బంగారం, 85వేల నగదు స్వాధీనం

## -మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్రాజు

*మిర్యాలగూడ, జూన్ 12 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని రవీందర్నగర్లో ఇటీవల బంగారం చోరీ కాగా సంబంధిత నిందితులను అరెస్ట్ చేసినట్లుమిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్రాజు వివరాలు వెల్లడించారు. బుధవారం స్థానిక డిఎస్పి కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ రవీందర్నగర్కు చెందినకంచర్ల ఊర్మిళ గత నెల 30న బంగారం చోరీ కాగా అలస్యంగా గుర్తించిన బాధితులు ఈనెల 5న ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టి ఇద్దరి మహిళ నిందితులనుంచి 8 తులాల బంగారం, రూ.85వేల నగదును స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ నరేష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం

*నేరేడుచర్ల జూన్ 12 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత ్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు. ప్ల కార్డుల తో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా లయన్స్ క్ల బ్ డి స్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మదు, జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి, అధ్యక్షులుచల్లా ప్రభాకర్రెడ్డిలు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, చిన్న పిల్లలను ఎక్కడా పనులు చేయించరాదదని, చిన్న పిల్లలను బాల కార్మికులుగాతయారు చేయకుండా పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, మాజీ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, క్లబ్ సభ్యులు ఎస్.కె.యూసుఫ్, ఉప్పాల లక్ష్మారెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, చిత్రం విశ్వనాథ్, మూలగుండ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి జూన్ 12 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక

### అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక

ప్రభాతవార్త, సూర్యాపేట:

2024-25 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థి, విద్యార్థులకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ 3,5,8 తరగతులకు గాను జిల్లాకు 31 సీట్స్ కేటాయించిందని, జిల్లాలో 3వ తరగతికి సంబంధించి 110 దరఖాస్తులు, 5వ తరగతికి 126 దరఖాస్తులు అలాగే 8వ తరగతికి 94 దరఖాస్తులు, మొత్తం 330 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో లాటరీ పద్ధతి ద్వారా 3వ తరగతిలో 16 మంది, 5వ తరగతిలో 8 మంది అలాగే 8వ తరగతిలో 7 మంది మొత్తం 31 మందిని



ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.శంకర్, సూపరిండెంట్ శ్రవణ్‌కుమార్, డిఈఓ కార్యాలయ సూపరిండెంట్ పార్థ సారథి, గిరిజన నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరైయ్యారు.

## వలిగొండ ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండలం 37 గ్రామపంచాయతీలతో జిల్లాలోని అతిపెద్ద మండలంగా ఉండడంతో పాటు కొనసాగిస్తున్న మండల రైతాంగానికి ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం మండల కేంద్రంలో అందుబాటులో లేక భువనగిరి జిల్లా కేంద్రంతోపాటు రామన్నపేటకు ట్రాన్స్ఫార్మర్లను తీసుకెళ్లడానికి రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుందని, వేలాది రూపాయల అదనపు భారాన్ని భరించాల్సి వస్తుందని, వెంటనే వలిగొండలో స్థానిక సబ్‌స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలం రెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కుర్రారం పాఠశాలలో అంబరాన్ని అంటిన పునః ప్రారంభ సంబరాలు

రాజాపేట ప్రభాతవార్త:



పాఠశాల పునః ప్రారంభం కార్యక్రమాన్ని బుధవారం రాజాపేట మండలం కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పచ్చని తోరణంలచే పాఠశాల మొత్తం అలంకరించారు.

రంగురంగుల రంగవల్లులతో ప్రాంగణమంతా పండగ వాతావరణంలో నూతన పాఠ్య పుస్తకములు నోట్ పుస్తకములు విద్యార్థులకు అందజేసారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత గురించి పాఠశాలలో అమలవుతున్న వివిధ రకాలైన ప్రభుత్వ పథకాల గురించి నాణ్యమైన విద్య గురించి పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజనం, ఉచిత రెండు జతల యూనిఫాం మొదలగు విషయాల గురించి ప్రధాన ఉపాధ్యాయులు బి.పరమేష్ వివరించారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నందా శ్రీలత, ఉపాధ్యాయులు కరుణ, ఎస్.రాజు, లక్ష్మీ సామ్రాజ్యం, ఈ.సుజాత, కే.కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

కార్పొరేషన్, జూన్ 12, ప్రభాతవార్త


నగరంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ ప్రభాతటాకీస్ సెంటర్ నందు శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అభిషేక పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మంనగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. అభిషేక కార్యక్రమానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఖమ్మం నగర ప్రజలకు అమ్మవారి, కృప కటాక్షలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాత టాకీస్ సెంటర్ భక్తబృందం పాల్గొన్నారు.



## న్యాయసేవా సంస్థలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీ

ఖమ్మం లీగల్, జూన్ 12, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆఫీసులో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేయటానికి మూడు పోస్టులను భర్తీ చేసే నిమిత్తం పరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిన్నటి రోజున ఆఫీస్ క్లర్క్ ఉద్యోగానికి గాను టైపింగ్ పరీక్షను నిర్వహించి తదుపరి ఇంటర్వ్యూలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని కమిటి నిర్వహించింది. ఇంటర్వ్యూల అనంతరం ఎంపికైన అభ్యర్థికి ఎప్పటికప్పుడే నియామక ఉత్తర్వులను జారీ చేశారు. బుధవారం డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు టైపింగ్ పోస్ట్, మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించారు. బుధవారం ఆఫీసు సబార్డినేట్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.



## సూర్యాపేట వార్త

# సూర్యాపేటలో భారీ వర్షం

### విరిగిపడిన చెట్లు

ప్రభాతవార్త, సూర్యాపేట :



సూర్యాపేట పట్టణంలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి జనం ఉబ్బరపోతతో ఇబ్బందులు పడ్డారు. వర్షం రాకతో ఉపశమనం పొందారు. కొంతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. తరువాత అధికారులు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. పలు వీధుల్లో చెట్లు, కొమ్మలు విరిగిపడ్డాయి. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డుగా పడ్డ చెట్ల కొమ్మలను తొలగించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు.

## రాజాపేటలో బడిబాట ర్యాలీ

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండల కేంద్రంలో బుధవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. బడీడు పిల్లలందరూ బడిలో చేరాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన వీధుల గుండా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పిడి గవ్వల రాములు, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తరగతి గదులను ప్రారంభించిన విద్యా కమిటీ చైర్మన్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మోత్కుపల్లి ప్రమీల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాంప్రసాద్, బుస్సా రమేష్, మాజీ సర్పంచ్



ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, కాలె నరసింహులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పారుపల్లి పాఠశాలలో మరమ్మత్తులకు ప్రభుత్వము విడుదల చేసిన నిధులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా అన్ని రూములు విద్యుదీకరణ, టాయిలెట్ల మరమ్మతులు ఫ్లోరింగ్ పనులు నూతక కిటికీలు, డోర్లు పూర్తి చేయగా పాఠశాల చైర్పర్సన్ మోత్కుపల్లి ప్రమీల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రాంప్రసాద్, బుస్సా రమేష్, మాజీ సర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్ర రెడ్డి, కాలె నర్సింలు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నామ మాత్రంగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

వలిగొండ ప్రభాతవార్త:

వలిగొండ మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ గదిలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశం బుధవారం సాదాసీదగా, నామ మాత్రంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులకు వివరించారు. నీటిపారుదల అధికారుల నిర్లక్ష్య కారణంగా రైతాంగం సాగు నీరు అందక ఇబ్బందులు ఎదురుకొంటున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజాప్రతినిధులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమలింగం కాల్వకు పడిన గండ్లు, గుర్రపు డెక్క ఆకు తొలగించి చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీలకు చివరి సమావేశం కావడంతో ఆప్యాయత, అనురాగాలతో సమావేశం నిరవ్హాఇంచారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమబాలనర్సింహ్మా, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ శ్రేణులు ఘనంగా సంబరాలు

ఆలేరు ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ వద్ద ఆలేరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్లు పంపిణీ, బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి సాంబిరెడ్డి, ఆనంతుల నర్సింహారెడ్డిలు మాట్లాడుతూ.. తెలంగాణలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్, జిల్లా నాయకులు రాచర్ల నర్సింహులు, వడ్డేమాన్ వెంకటేశన, వాసాల బిక్షపతి, కొంతం సిద్ధార్థ, కుడికాల రాజీవ్, శీలం శ్రీనివాస్ రెడ్డి, మచ్చ నర్సింహ గౌడ్, చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ముక్కెర్ల శ్రీశైలం యాదవ్, కల్లెం బాబురావు గౌడ్, సజ్జ శేషగిరి రావు, గుండా భాస్కర్, పొలాసు వెంకన్న, బోట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

గుండాల ప్రభాతవార్త:

ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. బుధవారం ఆమె గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు వేసవి సెలవుల అనంతరం బుధవారం గుండాల మండలంలో పాఠశాలలు ప్రారంభమయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో బడిబాట కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధుల పాల్గొని ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా వస్తా కొండూరు గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో పాల్గొని వారికి మొక్కలు పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని పెద్ద పడిశాల, బండ కొత్తపల్లి, తుర్కలషాపురం, వంగాల, నూనెగూడెం, మరిపడగ, మాసాన్‌పల్లి, సుద్దాల అనంతారము, గంగాపురం, రామారం, అంబాల తదితర గ్రామాల్లో పండగ వాతావరణంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవిక, మండల విద్యాధికార వి.శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్కర్తి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు శ్రీరంగం నరసయ్య, వెంకన్న, పి.యాదగిరి, వస్తా కొండూరు ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రత్యూష రెడ్డి, పాఠశాల చైర్మన్ సోమలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ అన్నెపర్తి మమత, ఉపాధ్యాయులు మెర్సీ గ్రేసీ, హరిత, జగన్, రవి, భాగ్యలక్ష్మి, వస్తాకొండూరు ఉపాధ్యాయులు బిక్షమయ్య, ఉషశ్రీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నిలిచిన వలిగొండ జిల్లా పరిషత్ పాఠశాలలు

వలిగొండ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం చేరువలో, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా వలిగొండ శ్రీ వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలిచినది. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లి దండ్రులకు, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల పనితీరు, వసతులు, ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న అవసరాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల సాధించిన విజయాలపై ముద్రించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి వ ఖ్యఅతిథిగా ఎంపీపీ నూతి రమేషన రాజు పాల్గొని ఆవి ష్కరించి, మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న ప్రైవేటు పాఠ శాలలకు దీటుగా 9.2జీపీఏ సాధించి ముందుందని, అందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవ సరా లను సద్వినియోగం చేసు కోని మంచి విద్యను అందుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ మాట్లాడుతూ.. యాదాద్రి జిల్లాలోనే ఇంత పెద్ద పాఠశాల, ఫర్నిచర్, కంప్యూటర్, డిజిటల్ క్లాసులు నిర్వహణ, విశాలమైన క్రీడా ప్రాంగణం, విశాలమైన తరగతి గాదులు, విద్యావంతులైన అనుభవగ్యులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందిస్తున్నమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన అందించి వంద శాతం, 10 జీపీఏ సాధించేందుకు కృషి చేస్తామని, విద్యార్థుల భవిష్యత్ కార్యచరణ ముందుకు వెళ్లి విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తామని అందుకు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశా లలకే తమ పిల్లలను పంపి ంచాలని కోరారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వం అంది ంచిన యూనిఫామ్స్, పాఠ్య పుస్త కాలు, నోటు పుస్త కాలు పాఠశా లలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు అందించారు. అదేవి ధంగా మండలంలోని నాగారం, టెకుల సోమారం గ్రామాలలో బడిబాట కార్యక్ర మాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమ బాలనర్సింహ, ఎంపీటీసీలు పలుసం రమేష్, కుందారపు యశోధ, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, ఏపీఎం జాని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి
వార్త

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఆలేరు ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గం స్థాయిలో ఆలేరు, యాదగిరిగుట్ట, గుండాల మండలంలో 51 మందికి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, పథకం కింద మంజూరు అయిన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ముందుగా స్థానిక డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యతో ఇబ్బంది పడుతుండడంతో వెంటనే స్పందించి స్థానిక మున్సిపల్, రెవెన్యూ సిబ్బందితో కలిసి సందర్శించి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ మూలంగా ప్రజా సంక్షేమ ఫథకాలు అమలు చేయకుండా కొంత ఆలస్యం జరిగిందన్నారు. కోడ్ ముగిసిందని, ఇక ప్రజా సంక్షేమానికి పేద్దపీఠ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కమీషనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికునికి పరామర్శ

ఆలేరు ప్రభాతవార్త:



రైలు ప్రమాదంలో కాలును కోల్పోయిన ఆలేరు మున్సిపల్ కార్మికడు సాయిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో బుధవారం ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పరామర్శించారు. కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుత్తా శమంతక రెడ్డి, మొరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ద్యారాపు శంకర్, జుకంటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తుంది

తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని ఎస్సీ కారొ పరేషన్ ఈడీ, మండల స్పె షల్ ఆఫీసర్ జినుకుల శ్యాంసుందర్ అన్నారు. మంగళ వారం తుర్క పల్లి మండలం దతా త్రయపల్లి, వాసాలమర్రి గ్రావ ంంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సంరద్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నోట్ బుక్కులను, పుస్తకాలను, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళ్తున్నారని అన్నారు. పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందిచడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుందని అన్నారు. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించిపై స్థాయికి వెళ్లాలని అన్నారు.. గత సంవత్సరంలో 10వ తరగతిలో 9 జీపీఏ సాధించి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్న విద్యార్థులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జనార్ధన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితమైన నాణ్యమైన విద్య

## - పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ
## - ఆర్డీవో వి.శ్రీనివాసులు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 12 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని ఆర్డీవో వి.శ్రీనివాసులు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని కనకదుర్గ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నిర్వహించిన నూతన విద్యా సంవత్సర ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాగంగా విద్యార్ధులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధులను చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయలు ఎ.రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ కమీ షనర్ శ్రీనివాసరెడ్డి, ఇంఛార్జ్ తహసిల్దార్



నాగేందర్, మండల విద్యాధికారి భూక్య సైదానాయక్, కౌన్సిలర్ ఫణికుమారి, ఆర్ఐ షరీఫ్, మెప్మా సివో సాయికృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌కుమార్, రామతారక, లక్ష్మికాంత్, సిఆర్‌పి సైదులు, మెప్మా సిబ్బంది, విద్యార్ధుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయనాయుడు

*నేరేడుచర్ల జూన్ 12 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్య.కా.స భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ విద్యార్ధులకు అన్ని సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పనులు ముందకు సాగటం లేదని విమర్శించారు. ఉపాధ్యాయులను నియమించకపోవడం వల్లన విద్యార్ధులకు సబ్జక్టులు బోధించే వారు లేక ప్రైవేట్ పాఠశాలల పిల్లల



కంటే చదువులో వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ ప్రశ్నార్ధకంగా మారిందని జిల్లావ్యాప్తంగా అనేక బాలికల పాఠశాలల్లో 500 మందికి పైగా విద్యార్ధినిలు ఉన్నప్పటికీ ఒకే ఒక బాత్రూం ఉండటం వల్ల ఆడ పిల్లలు అనేక అవస్థలు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్కావెంజర్లను నియమిస్తామన్న హామీ అమలు కాలేదని వాపోయారు.

## మేళ్లచెరువు మండలంలో 23 ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, స్కూల్ డ్రస్‌లు పంపిణీ

*మేళ్లచెరువు జూన్ 12 ప్రభాతవార్త*



మండలంలోని 4 జిల్లా పరిషత్ పాఠశాలలు, 1 కస్తూరిబా పాఠశాల, 3 ప్రాథమికోన్నత పాఠశాలలు, 15 ప్రాథమిక పాఠశాలలు మొత్తం 23 పాఠశాలల్లో బుధ వారం విద్యార్ధులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప యూనిఫాం స్కూల్ డ్రస్‌లు అన్ని గ్రామాల్లో గల పాఠశాలల్లో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్ధులంతా సత్వరమే పాఠశాలల్లో చేరి పుస్తకాలు, డ్రస్‌లు ఉచితంగా పొందాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పి టిసి శాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఎంఈవో భూక్య సైదానాయక్, మధుతోపాటు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల కమిటి సభ్యులు, విద్యార్ధులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్ధులంతా వెంటనే ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలి

*మేళ్లచెరువు జూన్ 12 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం, యతిరాజపురంతండా, రేవూరుతోపాటు వివిధ గ్రామాలలో బుధవారం జరిగిన బడి బాట కార్యక్రమాల్లో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప స్కూల్ యూనిఫాం దుస్తులు విద్యార్ధులకు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని విద్యార్ధులంతా వెంటనే అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో చేరి పుస్తకాలు, డ్రస్సులు, ఉచితంగాపొందాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో గల అన్ని సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఎంఈవో భూక్య సైదానాయక్, ప్రజా ప్రతినిధులు, పాఠశాలల కమిటీల సభ్యులు, ఉపాద్యాయులు, విద్యార్ధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ

*నేరేడుచర్ల జూన్ 12 ప్రభాతవార్త*

ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాల్టీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్ధులకు ఉచితంగా ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాపోలు నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్ధులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేసినందున విద్యార్ధులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాదించాలని కోరారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ సైదులు, మండల విద్యాధికారి



పానుగోతు చత్రునాయక్, మున్సిపల్ కమీషనర్ అశోక్‌రెడ్డి, ఎంపివో విజయకుమారి, ఎంఎన్‌వో పి.సత్యనారాయణరెడ్డి, ప్రదానోపాధ్యాయులు బట్టు మధు, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, ఏపిఎం నాగేందర్, పాఠశాల ఉపాద్యాయులు వి.రమేష్, శ్రీధర్, కె.మాధవి, అనసూర్య, నరసకుమారి, పద్మావతి, సైదులు, శౌరి, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, నరసింహారావు, అన్నపూర్ణ, మాధవి, కళ్యాణి, స్రవంతి, రవి, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# మోగిన బడి గంట

## - విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం సాదర స్వాగతం

*నేరేడుచర్ల జూన్ 12 ప్రభాతవార్త*



విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా తొలిరోజు బుధవారం పాఠశాలలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్ధులకు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఉపాధ్యాయ బృందం సాదర స్వాగతం పలికారు. పాఠశాల పునః ప్రారంభాన్ని పురస్కరించుకొని తరగతి గదులను అందంగా, ఆకర్షణీయంగా బెలూన్లతో, పూలమాలలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మరియు ప్రాథమిక పాఠశాలల ప్రదానోపాధ్యాయులు బట్టు మధు, వి.రమేష్, ఉపాధ్యాయ బృందంసభ్యులు వై.నరసకుమారి, పి.పద్మావతి, ఎం.సైదులు, రషీద్‌ఖాన్, ఆర్.శౌరి, కె.వెంకటేశ్వరరావు, సిహెచ్.ప్రభాకర్‌రెడ్డి, ఎ.అన్నపూర్ణ, ఎన్.నర్సింహారావు, ఎం.మాధవి, సి.కళ్యాణి, బి.భవాని, డి.రవి, ఎం.కృష్ణ, ప్రసాద్, కె.శ్రీనివాసరావు, కె.స్రవంతి, విజయ, భూదేవి, అనన్నపూర్ణ, ఎస్‌కె.లాల్‌సాహెబ్, బి.విజయలక్ష్మి, జి.సరస్వతి, ఎల్.ఫాతిమా, వెంకటేశ్వర్లు, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతిస్వామివారి సన్నిధిన ఘనంగా సహస్రనామ అర్చనలు, పారాయణములు

*మేళ్లచెరువు జూన్ 12 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో గల శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా గణపతిస్వామివారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణవ ఝార్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

*నేరేడుచర్ల జూన్ 12 ప్రభాతవార్త*



వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మార్కెట్‌లో నకిలీ విత్తనాలు అమ్మకాలు జరగకుండా వ్యవసాయాధికారులు అరికట్టాలని భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గత ఏడాది కరువు పరిస్థితుల దృష్ట్యా కష్టకాలంలో ఉన్న రైతన్నలు నష్టపోకుండా ఉండటానికి, అదిక దిగుబడిని ఇచ్చే వరి విత్తనాలను వ్యవసాయ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా నిరంతర తనిఖీలు చేసి రైతన్నలు నష్టపోకుండా కాపాడాలని కోరారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు చొప్పున అన్నదాతలకు అందించాలని, రైతు కూలీలకు రూ.12 వేల చొప్పున అందించి ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రామ పంచాయితీకి వాటర్ ట్యాంకర్ల బహుకరణ



*మఠంపల్లి జూన్ 12 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని స్థానిక సాగర్ సిమెంట్ పరిశ్రమవారి ఆధ్వర్యంలో మఠంపల్లి గ్రామ పంచాయితీ మంచినీటి అవసరాల కోసం గ్రామంలోని చెత్త సేకరించేందుకు బుధవారం పరిశ్రమ అధికారులు రెండు వాటర్ ట్యాంకర్లను, చెత్త సేకరించే ట్రక్‌ను గ్రామ పంచాయితీ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమవి.పి ఎం.వి.రమణమూర్తి మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం, విద్య, వైద్యం కోసం పరిశ్రమ పరిధిలోని గ్రామాలకు తమ వంతు కృషి చేస్తున్నామని, గతంలో గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటు, గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం ఆర్థికంగా సహకరిస్తున్నామని గతంలో కూడా వాట ర్ ట్యాంకర్లను అందజేయడం జరిగిందని, పరిశ్రమ పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను మా దృష్టికి వచ్చిన వాటిని వీలైనంత వరకు పరిష్కరిస్తున్నామని, గ్రామాభివృద్ధికి పరిశ్రమ సహకారం ఎప్పుడు ఉంటుందని వారన్నారు. అనంతరం గ్రామ మాజీ సర ్పంచ్ ఆదూరి స్రవంతి కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం ట్రాక్టర్, చెత్త సేకరణ కోసం ట్రక్‌ను అందజేయాలని కోరిన వెంటనే పరిశ్రమ యాజమాన్యం స్పందించి వాటర్ ట్యాంకర్‌ను, ,ట్రకు ్కను అందజేశారన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పరిశ్రమ వారు నిరంతరం కృషి చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జానకిరాములు, ఎంపివో ఆంజనేయులు, వల్లపుదాసు మహేష్‌గౌడ్, కర్నె వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శౌరి, జానీబాషా, వీరబాబు, ధైదా రాయలు, ఏసుమళ ్ల రాము లు, దగ్గుపాటి రత్నం, బాలగురవయ్య, కృపానందం, వల ్లపుదాసు హనుమంతు, పాపిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## చదువుతోనే నాగరికత అభివృద్ధి

## - గ్రామంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పాఠశాల అభివృద్ధికి అండగా ఉండాలి

## - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



*తుంగతుర్తి, జూన్ 12 ప్రభాతవార్త:*

గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని చదువుతూనే నాగరికతని...నాగరికతతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ఎనమల రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని బడిబాట కార్యక్రమాన్ని పెట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ హయాంలో 6000పాఠశాలలు మూతపడినట్లు తెలిపారు. నేడు ప్రతీ పాఠశాలను తెరచి విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నాడని తెలిపారు. రానున్న రోజుల్లో మెగా డీఎస్సీని వేసి నిరుద్యోగుల ఉద్యోగ అవకాశ్యాలు కల్పిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం చక్కటి వాతావరణంలో విద్యార్థుల విద్యను అభ్యసించాలని వారికి తగ ్గట్టు ్ట విద్యార్థులకు ఇంగ్లీష్ మాధమాల్లో బోధించాలని కోరారు. పాఠశాల ప్రహారికి ఎస్టిమేషన్ వేసి నిధులు మంజూరు చేస్తానని, 10/10జీపీఏ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతీ వ్యక్తి పాఠశాలకు ఒక విద్యార్థిని చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల బస్సులు గ్రామాల్లో తిరగకుండా రాకుండా చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్ రెడ్డి, డీఆర్‌డీఏపీడీ బసవరాజు, ఎంఈవో బోయిన్ లింగయ్య, అమ్మబడి కమిటీ చైర్మన్ దొంగరి గోవర్ధన్, ఒరుగంటి సత్యనారాయణ, ప్రవీణ్ రెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, సుజన్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## తహసీల్దార్ అమిన్ సింగ్

*మద్దిరాల, జూన్ 12 ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తహసీల్దార్ అమిన్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ప్రాథమిక పాఠశాలలో నిర ్వహించిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, యునిఫాం ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని వాటికి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, రాజీవ్, ఉపాధ్యాయులు రమేష్, మురళి, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల వెంకటేష్ యాదవ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బీసీల మహాధర్న వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ సంఘం నాయకులు కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ గుణగణాలు చేసి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి అధికారంలోకి చేపట్టడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. అసెంబ్లీలో కుల గణన బిల్లును ఆమోదం తెలపాలని, కులగనన చట్టభద్రత కల్పించాలని, విధివిధాన కోసం నిపుల కమిటీ ఏర్పాటు చేయాలని బీసీ కార్పొరేషన్ గురించి బీహార్ రాష్ట్రాన్ని మోడల్‌గా తీసుకోవాలని, ఈనెల 15 ఇందిరా పార్కు దగ్గర బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ఆధ్వరనంయలో జరిగే మహాధార్నకు బీసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సీతరాజు యాదవ్, గుంటి గణేష్, సోమల కరుణాకర్, మేకల పాండు, మల్లేష్, గుండెబోయిన రమేష్, రాసాల ఐలేష్ యాదవ్, కానుగంటి భాను పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త



తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 12 ప్రభాతవార్త*



మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ ్య అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో మున్నూరు కాపు చైతన్య యాత్ర గోడ పత్రికలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్, పంచాయితీ ఎన్నికల్లో మున్నూరు కాపులు పోటీ చేసి గెలుపొందాలని కోరారు. కాపులు ఐక్యంగా ఉండి రాజ్యాంగబద్ధంగా రావాల్సిన పదవులు, నిధులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా స్థా నిక నాయకులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునూ ్నరు కాపు సంఘం నాయకులు ధూళిపాల ధనుంజయనాయుడు, రాష్ట్ర ఆర్గ ్నైజిం గ్ సెక్రటరీ ధూళిపాల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కోల నాగేశ్వరరావు, నాయకులు రాయల వెంకటేశ్వర్లు, శాసనాల నాగసైదులు, రాంశెట్టి రాము, కంబాల శ్రీనివా స్, కొట్టు ్ట బాబు, కొట్టు మోహన్‌రావు, శెట్టి శ్రీను, అమరోజు నాగరాజు, మేకల వెంకటేశ్వర్లు, మన్నెం వీరబాబు, బాల వెంకటేశ్వర్లు, గంధం శ్రీను, ఏనుగుల వీరాంజనేయులు, ఏపూరి సందీప్, రాజశేఖర్, కాల్వ వెంకటేశ్వర్లు, కాల్వ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొనా ్నరు.

# నేడు హుజూర్‌నగర్‌లో విద్యుత్ అంతరాయం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 12 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని హుజూర్‌నగర్- మఠంపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఏఈ రాంప్రసాద్‌తెలిపారు. పట్టణంలోని మఠంపల్లి బైపాస్ రోడ్డులో లైన్ లాగుట కొరకు రెడ్డి బజార్, అంబేద్కర్ కాలనీ, మఠంపల్లి బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో లక్కవరం , అనుముల గూడెం రహదారి ప్రాంతాల్లో ఉదయం 8గం.ల నుంచి మద్యాహ్నం 2 గం.వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ తెలిపారు.

# మున్నూరు కాపు కార్పోరేషన్‌కు

## రూ 2 వేల కోట్ల నిధులు కేటాయించాలి

## అధ్యక్షులు కొండ దేవయ్యపటేల్

*మఠంపల్లి జూన్ 12 ప్రభాతవార్త*



రాష్ట్ర మునూ ్నరు కాపు సంఘం కార్పోరేషన్‌కు ప్రభుత్వం రూ.2 వేల కోట్ల నిధులను కేటాయించాలని తెలంగాణ మున ్నా ్నరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొం డ దేవయ్య పటేల్ కోరారు. బుధవారం సూర్యాపేట జిల్లాలో రాజకీయ చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని మట్టపల్లిలో మున్నూరు కాపు సంఘం నిత్య అన్నదాన సత్రంలో ఆ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు రాజకీయ చైతన్య యాత్ర గోడ పత్రికలు ఆవిష ్కరిం చారు అనంతరం మట్లాడూతా తెలంగాణ రాష్టంలో మునూ ్నరు కాపులు రాజ్యాధికారం సాధించాలని, ఎమ్మెలుగా, ఎంపిలుగా చట్ట సభల్లో ఎన్నిక కావాలని, రా నున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసిలుగా, సర్పంచ్‌లుగా. కార్పోరేటర్లుగా, మున్సిపల్ కౌన్సిలర్లుగా ఎన్నిక కావాలని, ప్రభుత్వం కాపు కార్పోరేషన్‌కు నిధు లు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపుసంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, రాంశెట్టి అప్పారావు, శ్రీనివాసరావు, అచు ్యత్‌రావు, కాశయ ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు రిజర్వేషన్లు తగ్గిస్తే సహించేదిలేదు

కురవి,జూన్12,ప్రభాతవార్త



జనాభా ప్రతిపాదికన ప్రభుత్వ జివో 33ద్వారా గిరిజనులకు ఇచ్చిన 10శాతం రిజర్వేషన్ ఉండాల్సిందేనని దానిని తగ్గించే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమానాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్‌శాతాన్ని తగ్గించే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. జీవో నెంబర్ 3 అమలు చేసేదాకా పోరాటం ఆపేది లేదన్నారు. హైకోర్టులో గిరిజన వ్యతిరేకులు వేసిన పిటిషన్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తండాలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి అభివృద్ధికి 100కోట్ల నిధులు కేటాయించాలన్నారు. గిరిజన, దళితులపై అగ్రవర్ణాల దాడులు ఆగాలంటే ఎస్సి,ఎస్టి కేసులు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అనంతరం సంఘం మండల నూతన అధ్యక్షునిగా బానోత్ శ్రీనునాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పాపావత్ గోపినాయక్, శ్రీనునాయక్, యశ్వంత్, వినోద్, రాజేష్ పాల్గొన్నారు.

# ప్రవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే

దంతాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాలయాలతో కూడిన నాణ్యమైన విద్యతో పనిచేయనున్నాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. అచార్య జయశంకర్ బడిబాట కార్య క్రమంలో బాగంగా మండలంలోని కుమ్మరికుంట్ల, దంతాలపల్లి, బీరిశెట్టిగూడెంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ...ప్రభుత్వం సరికొత్త విధానంను ప్రవేశపెట్టిందని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే విద్యార్థులు ఎన్నో ప్రయోజనాలు పోందవచ్చునని సూచించారు. ప్రవేట్ పాఠశాలల మోజులో పడి తల్లితండ్రులు వేలకు వేలఫీజులతో ఇబ్బందులు పడొద్దనే ప్రభుత్వం అనేక సంక్షేమాలను విద్యార్థులకు ఉచిత బట్టలు,పాఠ్యపుస్తకాలు,మధ్యాహ్న భోజనం వంటివి తీసుకొచ్చిందన్నారు.ఉపాధ్యాయులు ఈ విషయాలను తల్లితండ్రులకు వివరిస్తు నూతన అడ్మిషన్లు తీసుకుంటూ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తూర్పు జర్నలిస్టులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయండి

## మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేసి వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు

పోచమ్మ మైదాన్, జూన్ 12, ప్రభాతవార్త



వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వం 200 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించింది. వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం నిర్మించిన ఆ ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వలేకపోయింది. ఆ డబుల్ బెడ్ రూం ఇండ్లను సాధ్యమైనంత త్వరంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకుని పంపిణీ చేయాల్సిందిగా వరంగల్ తూర్పు జర్నలిస్టులు మంత్రి వినతి పత్రం అందజేశారు. మంత్రి కొండా సురేఖ ఇందుకు సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామని సంబంధిత అధికారులతో మాట్లాడి వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు బండి రవి, కమటం వేణుగోపాల్, అజయ్, అమీర్, చిన్నబాబు, వంశీ, అనిల్, ప్రభాకర్, గంగరాజు, నితీష్, నాగరాజు, శ్యాం, అక్రమ్ తదితరులు ఉన్నారు.

# మూడు గంటలు తాడిచెట్టుపై గీతాకార్మికుడి నరకయాతన

నడికూడ,ప్రభాతవార్త:







హన్మకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో మార్క చక్రపాణి గౌడ్ వయసు 55 అనే గీతా కార్మికుడు తాడిచెట్టు ఎక్కి దిగుతుండగా కొద్దిదూరం దిగగానే మోకు అదుపు తప్పి జారడంతో తలకిందులుగా వేలాడుతూ తాడిచెట్టుపైన మూడు గంటలు నరకయాతన పడ్డాడు. గీతా కార్మికులు,ఫైర్ సిబ్బంది,గ్రామస్తులు మూడు గంటలు రిస్కు తీసుకొని గీతాకార్మికుడు చక్రపాణి గౌడ్ ప్రాణాలు కాపాడారు.వివరాల్లోకెళితే గ్రామస్తుల వివరాల ప్రకారం రోజూవారి పనుల్లో భాగంగా చక్రపాణి గౌడ్ మంగళవారం రాత్రి సమయంలో (అందాదా 9 గంటల సమయంలో)30 ఫీట్ల కంటే ఎత్తు ఉన్న తాడిచెట్టు ఎక్కి దిగుతుండగా కొద్ది దూరం దిగగానే మోకు జారి తాడి చెట్టుపైనే తలకిందులుగా వేలాడుతూ ఉన్నాడు.స్తానికంగా ఉన్న గీతాకార్మికులు వెంటనే గ్రామ ఎంపిటిసి భర్త పర్నెం మల్లారెడ్డికి గౌడ సంఘం అద్యక్షుడి ద్వారా సమా చారం అందజేయగా అతను వెంటనే పరకాల పోలీస్టేషన్‌కు విషయం తెలియజేశారు.వారు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండంతో వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ఫైర్ వేహికిల్‌కు ఉన్నటువంటి ఫైర్ టెండర్‌ను తాడిచెట్టుపై వరకు లేపి అతనిని కాపాడే ప్రయత్నం చేసి గీతాకార్మికులు,గ్రామస్తులు,ఫైర్ సిబ్బంది కలిసి దాదాపు అర్ధరాత్రి ఒంటి గంట వరకు రిస్కు తీసుకొని అతనిని చెట్టుపై నుండి కిందకు దింపారు.వెంటనే చక్రపాణి గౌడ్‌ను అంబులెన్స్‌లో పరకాల సివిల్ హస్పటల్‌కు తరలించారు.ప్రస్తుతం ఆరోగ్య పరిస్తితి బాగానే ఉన్నట్టుగా తెలుస్తుంది.సమాచారం అందిన వెంటనే స్పందించి గీతాకార్మికుడు చక్రపాణి గౌడ్ ప్రాణాలు కాపాడిన ఫైర్ సిబ్బందికి,తోటి గీతాకార్మికులకు,సహకరించిన గ్రామస్తులకు గౌడ సంఘం అద్యక్షుడు మార్క తిరుపతిగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఫైర్ సిబ్బందికి,పోలీసులకు కృతజ్ఞతలు-గ్రామ ఎంపిటిసి భర్త,కాంగ్రేస్ సీనియర్ నాయకుడు పర్నెం శ్రీలత మల్లారెడ్డిసమాచారం అందజేసిన వెంటనే స్పందించి ఘటనా స్థలానికి వచ్చి గీతాకార్మికుడి ప్రాణాలు కాపాడిన ఫైర్ సబ్బందికి,పరకాల పోలీసులకు,సహకరించిన గ్రామస్తులందరికి ఎంపిటిసి భర్త పర్నెం మల్లారెడ్డి ప్రత్యేక కృతజతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను తప్పక నెరవేరుస్తాం

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,జూన్12,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలన్ని తప్పక నెరవేరుస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కళ్యాణలక్ష్మికి ధరఖాస్తు చేసుకున్న వారికి రూ.ఒక లక్షా 116 రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 41మంది లబ్ధి దారుల్లో 34మంది బిసిలకు, 02మైనార్టీలకు, 2ఎస్సిలకు, 2ఈబిసిలకు, చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి చేపూరి మౌనిక, సోసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపిటిసి తిరుమల శైలజ, తహశీల్దారు పాల్గొన్నారు.

# కల్వల మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

కేసముద్రం రూరల్,ప్రభాతవార్త

మండలం లోని కల్వల మోడల్ స్కూల్, కాలేజిలో 2024-25 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ ఎం.శాంతికిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్లో 6,7,8,9,10 తరగతులతో పాటు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఎం.పిసి, బైపిసి, సిఈసి తదితర గ్రూపుల్లో ఆఫ్‌లైన్‌లో అడ్మిషన్లకై అర్హత కలిగిన ధృవపత్రాలతో అడ్మిషన్ పొందాలని సూచించారు. అడ్మిషన్ పొందిన బాలికలకు ప్రత్యేకంగా వసతిగృహం సౌకర్యం ఉందని అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీడ్రా ద్వారా 20మంది విద్యార్థుల ఎంపిక

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీ డ్రా పద్ధతిన 20మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన ఎంపికకు జిల్లాలోని 84మంది విద్యార్థిని విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో 20మంది విద్యార్థిని విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద జిల్లాలోని మూడు ప్రైవేటు పాఠశాలల్లో సీట్లు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 3వ తరగతిలో 10మంది విద్యార్థులు, 5వ తరగతిలో ఐదుగురు, 8వ తరగతిలో ఐదుగురిని మొత్తం 20మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని, జిల్లాలోని కడవెండి, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లిలోని మూడు ప్రైవేటు పాఠశాలల్లో సీట్లు భర్తీ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిని ప్రేమకళ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బట్టలు పంపిణి చేసిన మున్సిపల్ చైర్మన్

నర్సంపేట, ప్రభాతవార్త

స్థానిక మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బట్టలు పంపిణి చేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని హనుమాన్ దేవల్ మాడల్ ఇంగ్లీష్‌మీడియం, ప్రైమరి స్కూల్‌లో పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోతె కళావతి, స్పెషల్ ఆఫీసర్ సారయ్య, ఎంఈవో తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే




**ఆలేరు ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభం పురస్కరించుకొని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా ఆలేరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. బడిబాట కార్యక్రమాలను వివరించే గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఒకే ఆవరణలోఉన్న ప్రభుత్వోన్నత పాఠశాల, బాలికల పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల ద్వారా అందరికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని, అందుకోసం విద్యా కమీషన్‌ను ఏర్పాటు చేయనున్నదని, తద్వారా ప్రభుత్వ బడులు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నదని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన అత్యవసర వసతులు, విద్యాబోధన పరికరాలు, విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి మెనూతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు, తల్లిదండ్రులకు వారధిగా వుండి చదువుతో పాటు సమాజ విలువలు నేర్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల్ కోడ్ అమలులో ఉన్నా కూడా ఎన్నికల కమీషన్ ప్రత్యేక అనుమతితో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యవసర మరమ్మత్తులు, వసతులు కల్పించడం జరిగిందని, ప్రభుత్వం విద్యకు అందిస్తున్న ప్రాధాన్యతను తల్లిదండ్రులు గుర్తించాలని, ఉదయం పూట రాగి జావ, సాధ్యారణ విద్యతో పాటు వృత్తి విద్యలో సర్టిఫికెట్ కోర్సులు, ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ప్రత్యేక అవసరాల పిల్లలకు సమ్మిళిత విద్య, బాసర ట్రిపుల్ ఐటిలో ప్రవేశానికి అవకాశం. అత్యాధునిక డిజిటల్ తరగతులు, కంప్యూటర్ విద్య తదితర అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతుల సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వాటిని ఉపాధ్యాయులు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకొని విద్యాబోధన జరుపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో బోధన జరుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. బడిబాట కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో కల్పించిన వసతులు, నాణ్యమైన విద్యా బోధన గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ తరగతి గదులలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు తరచూ తల్లిదండ్రులతో సమావేశమై విద్యార్థులకు అందిస్తున్న బోధన, విద్యార్థులు కనబరుస్తున్న ప్రతిభను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మొరిగాడి మాధవి, ఆలేరు ఎంపీపీ గంధమళ అశోక్, యాదగిరిగుట్ట ఎంపీపీ వెంకటయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణ రెడ్డి, ఎంపీడీఓ, తహసిల్దారు శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ జె.కృష్ణ, పాఠశాలల హెడ్ మాస్టర్స్ శ్యామసుందరి, లక్ష్మి, సాగర్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి : అదనపు కలెక్టర్ గంగాధర్



**బీబీనగర్, జూన్ 12 ప్రభాతవార్త**

బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం జమీలాపేట గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికి వివరించి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, నోడల్ అధికారి సురేష్‌రెడ్డి, మాజీ సర్పంచులు సుభాష్‌రెడ్డి, పాండురంగం గౌడ్, శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎస్ఎంసి చైర్మన్ సునిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యత నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్



**వేములపల్లి ప్రభాతవార్త:** నిరక్షరాస్యత నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించి మిర్యాలగూడ నియోజకవర్గంలో నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు. అనంతరం పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, టాయిలెట్స్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల మోజులో పడి అధిక ఫీజులతో అప్పుల పాలు కావద్దన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పిల్లలు పాఠశాలకు రాకుండా నిరక్షరాస్యులుగా ఉండిపోకూడదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య, ఎంపీటీసీ పల్లా వీరయ్య, మండల విద్యాధికారి బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుసిరెడ్డి వెంకటరెడ్డి, పల్లా సోమమ్మ, పల్లా వెంకటయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మొదటగా ఏకరూప దుస్తుల తయారీ చేసిన సూర్యాపేట

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**మునగాల ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొదటిగా ఏకరూప దుస్తులు సూర్యాపేట జిల్లా తయారు చేసిందని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. బుధవారం మునగాల జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభించిన రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు పుస్తకాల పంపిణీ, ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ప్రభుత్వం పాఠశాలలో అన్ని వసతులను కల్పించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉండే విధంగా ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తున్నదని, అమ్మ ఆదర్శ పాఠశాల భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 536 పాఠశాల గాను 300 పాఠశాలలో పనులు పూర్తయిని రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కోడ్ ఉన్నందున ఇంకా 236 పాఠశాలలో పనులు పూర్తి కాలేదని వారంలోగా పనులు పూర్తి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మంచి ఆశయంతో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందిస్తున్నారని, స్వయం సహాయ సంఘాల ద్వారా ఏ గ్రూపు దుస్తులు తయారు చేయడం జరిగిందని, రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా ఇచ్చిన లక్ష్యాన్ని మొదటగా చేసిందని, స్వయం సహాయ సంఘాలకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, జడ్పిటిసి దేశ్ రెడ్డి, జ్యోతి, ఎంపీటీసీ కాసర్ల కల్పన, ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ సీఈఓ శిరీష, ఎంఈఓ సలీం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

